KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

## నేటి మాట

ఏ పరిస్థితుల్లో ఉన్నా నీ కర్తవ్యం
నీకు గుర్తుంటే జరగాల్సిన పనులు
అవే జరుగుతాయి




-స్వామి వివేకానంద

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 | సంచిక 51 | శనివారం 07 ఫిబ్రవరి 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-

# ఎయిర్ క్వాలిటీపై సర్కార్ అప్రమత్తం

## అధికారుల యాక్షన్ ప్లాన్ సిద్ధం




న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలో గాలి నాణ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఢిల్లీ పరిస్థితి హైదరాబాద్ నగరంలో రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే అన్ని భాగస్వామ్య శాఖలతో సమావేశాలు నిర్వహించడం, యాక్షన్ ప్లాన్ రూపొందించే అంశాలపై చర్చించింది. ఎయిర్ క్వాలిటీపై ఎంసీహెచ్ఆర్డీలో (ఎంసీఎచ్ఆర్డి) ప్రత్యేక సెమినార్ సైతం నిర్వహించారు. ఎయిర్ క్వాలిటీ మెరుగుపడితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్టని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించిన విషయం తెలిసిందే. దీనితో పాటు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్సీఏపీ)లో భాగంగా ఎయిర్ క్వాలిటీ మెరుగుపరచడానికి కేంద్రం నిధులు ఇస్తున్నది.

ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రోత్సాహం: రాష్ట్రంలోని అన్ని భాగస్వామ్య శాఖల అధికారులు గాలి శుభ్రతకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. వాహనాలు, రోడ్డు ధూళి, నిర్మాణాలు, పరిశ్రమలు, బహిరంగ దహనం వంటి ప్రధాన కాలుష్య మూలాలను ఈ ప్రణాళిక పరిష్కరిస్తోంది. ట్రాఫిక్ సమస్యతో వాహనాలు ఎక్కువ సమయం సిగ్నల్ వద్ద నిలిచిపోవడంతో కాలుష్యం పెరుగుతోందని అధికారులు గుర్తించారు. అందులో భాగంగానే 400 అడాప్టివ్ ట్రాఫిక్ సిగ్నల్ కంట్రోల్ (ఏటిఎస్సి) సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 15వ ఆర్థిక సంఘం నిధులతో తెలంగాణ రెడ్కో ఆధ్వర్యంలో 150 ఈవీ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తెలంగాణ ఆర్టీసీ సైతం ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయాలని నిర్ణయించి, 10 డిపోలలో ఈవీ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తోంది. టీజీఆర్టీసీ ఆధ్వర్యంలో 215 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేశారు. వీటిలో మొదటి దశలో 110 బస్సులను కొనుగోలు చేశారు.

## చైల్డ్ ట్రాఫికింగ్ కేసుల్లో కదిలిన డొంక
## నలుగురు ఏజెంట్లు అరెస్ట్




న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): అభంశుభం తెలియని, ముక్కుపచ్చలారని పసిప్రాణాలను అంగట్లో సరుకుల్లా అమ్మేస్తున్న భారీ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. వివరాల్లోకి వెళితే.. గుజరాత్ లో పుట్టిన శిశువులను విమానాలు, రైళ్లలో ఓ గ్యాంగ్ గుట్టుచప్పుడు కాకుండా హైదరాబాద్ కు తరలిస్తోంది. గత రెండేళ్లుగా ఈ దందాను నిరాటంకంగా కొనసాగిస్తోంది. ఓ మిస్సింగ్ కేసు విషయమై రంగంలోకి దిగిన అహ్మదాబాద్ పోలీసులు ఈ ముఠా గుట్టును రట్టు చేశారు.

## బొగ్గు గనిలో ఘోర ప్రమాదం..
## పదిమంది దుర్మరణం





## పంజాబ్‌లో దారుణం..ఆమ్ ఆద్మీ పార్టీ నేత లక్కీ ఒబెరాయ్ కాల్చివేత





## పెళ్లివేడుకలో అంతులేని విషాదం..
## బస్సు ప్రమాదంలో 13 మంది మృతి




## సిగ్గులేకుండా సమర్థించుకుంటున్నారు : టీడీపీ నేతలపై ఆర్కే రోజా ఫైర్




## ప్రాణం మీదకు తెచ్చిన ముక్కుపుడక!
## వైరల్ అవుతున్న షాకింగ్ ఎక్స్‌రే




## పాకిస్తాన్‌లో భారీ పేలుడు..
## 50 మంది దుర్మరణం




## రూ.23 కోట్ల విలువైన గంజాయి సీజ్.. నోరెళ్లబెట్టిన కస్టమ్స్ అధికారులు




# అర్బన్ డెవలప్‌మెంట్‌పై సీఎం ఫోకస్

## రెండేళ్లలో మున్సిపాలిటీలకు రూ.17 వేల కోట్ల నిధులు




- ☼పట్టణాభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన ఖర్చు
- ☼మున్సిపల్ శాఖలో చారిత్రక సంస్కరణలు
- ☼పరిపాలనా విభజనతో మెరుగైన పాలన వ్యవస్థ
- ☼టీసీయూఆర్ పరిధిలో ప్రత్యేక అర్బన్ అడ్మినిస్ట్రేషన్
- ☼సంస్కరణలతో కేంద్ర నిధులకు అర్హత
- ☼పెండింగ్ అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్
- ☼స్టాంప్ డ్యూటీ నిధులతో పట్టణాభివృద్ధికి ఊపిరి
- ☼మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి

**న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్)**

అభివృద్ధికి నిధుల్లేక నీరసించిన నగరాలు అభివృద్ధిబాట పట్టాయి. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించింది. ముఖ్యమంత్రే స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉండడంతో మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. రాష్ట్రంలోని 130 మున్సిపాలిటీలకు వివిధ పథకాల ద్వారా రాష్ట్రప్రభుత్వం రూ.17,472.22 కోట్లు విడుదల చేసింది. వీటితో దాదాపు 3,994 అభివృద్ధి పనులు చేపట్టింది. రోడ్లు రహదారుల నిర్మాణం, వరద నిర్వహణ నియంత్రణ పనులు, చెరువుల్లో కాలుష్యాన్ని అరికట్టడం, కాలనీలు, బస్తీల్లో సౌకర్యాలు కల్పించడం, పబ్లిక్ పార్కులు, నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచడానికి ఈ నిధులను ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వినియోగించింది.

మిగతాది 2 లో

## ఆర్బీఐ కీలక నిర్ణయం..
## రెపో రేట్లు యథాతథం




న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): బలమైన ఆర్థిక శక్తిగా భారత్ ఆవిర్భవించిన వేళ ఇవాళ జరిగిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య పరపతి సమీక్ష సమావేశంలో గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఈ మేరకు ఆర్‌బీఐ రెపో రేటును 5.25 శాతం వద్దే కొనసాగించాలని నిర్ణయించింది. ఇందులో ఎలాంటి మార్పు చేయబోమని స్పష్టం చేశారు.

## జర్నలిస్టులకు తీపికబురు..
## అక్రిడిటేషన్లకు ఈనెల 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ




న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల కోసం 'తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్-2025'ను అధికారికంగా విడుదల చేసింది. ఈ మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ (ఐ&పిఆర్) జీవో నెం.252ను జారీ చేస్తూ, కొత్త నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియను ప్రారంభించింది.

## కుమార్తె తెచ్చిపెట్టిన అదృష్టం.. లాటరీలో రూ. 49 కోట్ల జాక్‌పాట్




న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గతంలో పెద్దలు ఏ పని చేసిన శ్రమతో పాటు అదృష్టం కూడా ఉండాలని చెబుతూనే ఉంటారు. అదృష్టం అనేది ఎప్పుడు, ఎక్కడ, ఏ రూపంలో వస్తుందో ఎవరూ ఊహించలేరు. నేటి సమాజంలో ఆడ పిల్ల పుడితే కష్టంగా భావించేవారు వేలాది మంది ఉన్నారు. కానీ ఆ ఆడపిల్లలే నేడు తల్లిదండ్రులకు అదృష్టం గా మారుతున్నారు. కొందరు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు సాధించి తమ సత్తాను చాటుతుంటే మరికొందరు తమ అదృష్టంతో తల్లిదండ్రులకు లక్ ను తెచ్చి పెడుతున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే ఒకటి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కర్ణాటకలోని ఉడిపి జిల్లాకు చెందిన శంతను శెట్టిగార్ (33) అనే వ్యక్తికి తన కుమార్తే రూపంలో భారీ అదృష్టం వరించింది. అబుదాబీలో నిర్వహించిన ప్రతిష్టాత్మక 'బిగ్ టికెట్' రాఫెల్ డ్రాలో శంతను ఏకంగా 20 మిలియన్ దిర్హామ్స్ (రూ. 45.5 - 49 కోట్లు) గెలుచుకున్నాడు.

కుమార్తె సలహాతో అదృష్టం: శంతను శెట్టిగార్ గత కొన్నేళ్లుగా ఒమన్‌లోని మస్కట్‌లో ఒక ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గతంలో కొంతమంది భారతీయులు లాటరీలో భారీ నగదు గెలుచుకున్న వార్తలు వైరల్ కావడంతో అతను కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూశారు. ఈ క్రమంలోనే ఇటీవల తన స్నేహితుడితో కలిసి సుమారు రూ. 12,000 వెచ్చించి ఆన్‌లైన్ ద్వారా అబుదాబీ బిగ్ టికెట్‌ను కొనుగోలు చేశాడు.

## 'నీకు నువ్వు చక్రవర్తి అనుకుంటున్నావా?'..
## రాహుల్‌పై మోడీ ఫైర్



న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): విపక్ష పార్టీ ఎంపీలపై ప్రధాని మోడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం రాజ్యసభ లో మోడీ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ తనను తాను చక్రవర్తి అనుకుంటున్నారని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థపై విపక్ష నేతల్లో ఒక్కరికి కూడా అవగాహన లేదని ఎద్దేవా చేశారు. రాజ్యసభలో చర్చ జరిగేటప్పుడు సభ్యులంతా ఎంతో హుందాగా ఉండాలి. కానీ విపక్ష ఎంపీలు మాత్రం అందుకు భిన్నంగా ప్రవర్తించారు. చాలా అనుచితంగా ప్రవర్తించారని మోడీ సీరియస్ అయ్యారు.

బెంగాల్‌లో చొరబాట్లను ప్రోత్సహిస్తున్నారు. బెంగాల్ ప్రజల హక్కులను సీఎం మమతా బెనర్జీ హరిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలన్నీ వలసదారులను తరిమివేస్తున్నాయి. కానీ మన దేశంలో మాత్రం అక్రమ వలసదారులను రక్షించాలని అంటున్నారని మోడీ అసహనం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఆప్ నేతలు లిక్కర్ కుంభకోణాలకు పాల్పడ్డారు. దేశంలో కాంగ్రెస్ అనేక తప్పులు, కుంభకోణాలు చేసింది. కాంగ్రెస్ చేసిన తప్పులు సరిదిద్దడానికి మాకు చాలా సమయం పట్టింది. దేశ అభివృద్ధిని ఏనాడూ కాంగ్రెస్ పట్టించుకోలేదు. ఈయూతో చారిత్రక ట్రేడ్ డీల్ చేసుకున్నాం. అమెరికాతో ట్రేడ్ డీల్ మనకు ఎంతో లాభం. ముఖ్యంగా యువతకు లాభం జరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని మోడీ చెప్పుకొచ్చారు.

ఇదిలా ఉంటే, రాజ్యసభలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేపై ప్రధాని మోడీ సెటైర్లు వేశారు. ప్రధాని ప్రసంగంగా ప్రారంభం కాగానే విపక్షాలు నినాదాలు ప్రారంభించాయి. ఆ సమయంలో ఖర్గే తన స్థానంలో నిలబడి ప్రధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గమనించిన మోడీ.. 'ఖర్గే ఆయన వయసు దృష్ట్యా కూర్చుని నినాదాలు చేయవచ్చు' అని సెటైర్ వేశారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



# ఎయిర్ క్వాలిటీపై సర్కార్ అప్రమత్తం.. అధికారుల యాక్షన్ ప్లాన్ సిద్ధం

మొదటి పేజీ తరువాయి

| ఏడాది | వచ్చిన నిధులు | ఖర్చు చేసినవి |
|---|---|---|
| 2020-21 | 234.00 | 234.00 |
| 2021-22 | 118.00 | 113.06 |
| 2022-23 | 91.50 | 86.50 |
| 2023-24 | 164.72 | 117.85 |
| 2024-25 | 112.36 | 80.00 |
| **మొత్తం** | **720.58** | **633.41** |

| ఏడాది | ఎయిర్ క్వాలిటీ ($PM_{10} - \mu g/m^3$) |
|---|---|
| 2017-18 | 110 |
| 2018-19 | 96 |
| 2019-20 | 86 |
| 2020-21 | 88 |
| 2021-22 | 88 |
| 2022-23 | 83 |
| 2023-24 | 81 |
| 2024-25 | 81 |

హైదరాబాద్ మహానగరంలో కాలుష్యాన్ని తగ్గించడానికి 5,614 ఎకరాల్లో మొక్కలు నాటడం, గ్రీనరీని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నగరంలో వాహనాలు సాఫీగా వెళ్లడానికి ఫ్లైఓవర్లను నిర్మించాలని నిర్ణయించింది. ఇప్పటికే ఎస్ఆర్డీపీ లో భాగంగా 20కి పైగా ఫ్లైఓవర్లను నిర్మించారు. హెచ్-సిటీలో భాగంగా రూ. 7 వేల కోట్లతో ఫ్లైఓవర్లు, అండర్ పాసులను నిర్మించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనితో పాటు 3,240 కిలోమీటర్ల మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో 23 కిలోమీటర్ల సోలార్ రూఫింగ్ సైకిల్ ట్రాక్స్ ఏర్పాటు చేయనున్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ దగ్గర 250 కార్లు, 200 టూవీలర్స్ సామర్థ్యంతో కూడిన ఆటోమేటెడ్ మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కేబీఆర్ పార్కు వద్ద కూడా మల్టీలెవల్ పార్కింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

పరిశ్రమల నియంత్రణ..

పరిశ్రమల ద్వారా 32 శాతం కాలుష్యం పెరుగుతోందని అధికారులు గుర్తించారు. పరిశ్రమల ఉద్గారాల నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు, పరిశ్రమల పునర్వ్యవస్థీకరణ, జోనింగ్ సంస్కరణలు, మెరుగైన భూ వినియోగ ప్రణాళికలను రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలికి తరలించడానికి ప్రభుత్వం హిల్ట్ పాలసీని రూపొందించింది.

నిరంతర పర్యవేక్షణ

హైదరాబాద్ మహానగరంలో గాలి నాణ్యత నిరంతర పర్యవేక్షణకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ఆధ్వర్యంలో 14 స్టేషన్లను ఏర్పాటు చేశారు.

హైదరాబాద్ జిల్లా: జూపార్కులోని వెటర్నరీ హాస్పిటల్, సనత్ నగర్‌లోని టీజీపీసీబీ బిల్డింగ్, మలక్‌పేట్‌లోని లూయిస్ బ్రెయిలీ పార్క్, ఖైరతాబాద్‌లోని ఆర్టీఏ ఆఫీస్.

రంగారెడ్డి జిల్లా: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, కోకాపేట్ కమ్యూనిటీ పార్క్.

మేడ్చల్ – మల్కాజ్‌గిరి: కోంపల్లి కమ్యూనిటీ హాల్, కాప్రా జీహెచ్ఎంసీ సర్కిల్ ఆఫీస్, నాచారంలోని ఇండ్వా టెక్నాలజీస్.

సంగారెడ్డి జిల్లా: ఆర్సీపురం సింఫోనీ పార్కు, కందిలోని ఐఐటీ హైదరాబాద్, పటాన్‌చెరులోని ఇక్రిశాట్, బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా, పాశమైలారంలోని ఫైర్ స్టేషన్ బిల్డింగ్.

# అర్బన్ డెవలప్‌మెంట్‌పై సీఎం ఫోకస్

## రెండేళ్లలో మున్సిపాలిటీలకు రూ.17 వేల కోట్ల నిధులు

మొదటి పేజీ తరువాయి

ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి సీఎం ప్రత్యేక చొరవ చూపడంతో నగరాలు పరిశుభ్రంగా మారాయి.

మున్సిపల్ శాఖలో సంస్కరణలు..

గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజాప్రభుత్వం మున్సిపల్ శాఖలో సంస్కరణలు చేపట్టింది. పరిపాలన సౌలభ్యంతో పాటు అన్ని పట్టణాల అభివృద్ధి, మెరుగైన పౌర సేవలు, పర్యవేక్షణకు వీలుగా సంస్కరణలు అమల్లోకి తెచ్చారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఒకే శాఖగా ఉన్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ని రెండుగా విభజించారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీసీయూఆర్)లో ఉన్న జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అర్బన్ విభాగంగా ఏర్పాటుచేసి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నియమించారు. కోర్ అర్బన్ రీజియన్ వెలుపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను మరో విభాగంగా ఏర్పాటు చేసి మరో సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రభుత్వం నియమించింది. రాష్ట్రాల ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం(సాస్కీ) పథకం కింద అవసరమైన కీలక సంస్కరణలను ప్రభుత్వం పూర్తిచేసింది. దీంతో సంస్కరణల అనుసంధాన సహాయంగా రూ. 1,698 కోట్ల నిధులను పొందేందుకు తెలంగాణ అర్హత సాధించడం విశేషం.

పెండింగ్ పనులకు మోక్షం..

హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాలను అభివృద్ధి చేయాలనే భవిష్యత్ ఆలోచనలతో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రణాళికలు తయారు చేయించారు. 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న స్టాంప్ డ్యూటీ నిధులు రూ. 996.27 కోట్లను పట్టణాల అభివృద్ధికి ప్రజాప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. గతంలో రాష్ట్ర వాటా నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో అనేక అభివృద్ధి పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ప్రజాప్రభుత్వం రాష్ట్ర వాటాను వెనువెంటనే విడుదల చేస్తుండటంతో ఇంత కాలం పెండింగ్‌లో ఉన్న అన్ని పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభమయ్యాయి.

నిధులు కేటాయింపులు..

నగరాభివృద్ధి, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి ద్వారా 130 మున్సిపాలిటీల్లో 2,374 పనులకు రూ. 9,387.11 కోట్ల నిధులను కేటాయించింది. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా 85 మున్సిపాలిటీల్లో1,166 పనులకు రూ. 1,896.96 కోట్లు ఖర్చు చేసింది. ట్రాన్స్ ఫర్ డ్యూటీ కింద 110 మున్సిపాలిటీల్లో రూ. 462.19 కోట్ల నిధులు అందజేసింది. స్వచ్ఛభారత్ పథకంలో 236 మున్సిపాలిటీల్లో 347 పనులకు రూ. 462.19 కోట్లు (ఇందులో రాష్ట్ర వాటా రూ. 286.20 కోట్లు, కేంద్రం వాటా రూ. 175.99 కోట్లు) ఉన్నాయి. అటల్ మిషన్ ఫర్ రిజెనవేషన్ అండ్ ట్రాన్ఫమేషన్(అమృత్) పథకంలో భాగంగా 109 మున్సిపాలిటీల్లో 107 పనులకు రూ. 4,729.69 కోట్లకు పరిపాలన అనుమతులు జారీచేసింది.

# బొగ్గు గనిలో ఘోర ప్రమాదం.. పదిమంది దుర్మరణం

న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మేఘాలయ లో ఘోర ప్రమాదం జరిగింది. బొగ్గు గనిలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో పదిమంది కూలీలు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే.. గురువారం గనిలో బొగ్గు తవ్వకాలు చేపడుతోన్న సమయంలో ఒక్కసారిగా పేలుడు జరిగింది. దాంతో కూలీలంతా శిథిలాల కింద చిక్కుకుపోయారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాద తీవ్రతను బట్టి పది మందికి పైగా మృతిచెందినట్లు తెలిపారు. పేలుడుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈస్ట్ జయంతియా హిల్స్ జిల్లాలోని మ్యన్‌సింగ్‌హట్–థాంగ్‌స్కో ప్రాంతంలో ఉన్న బొగ్గు గనిలో ఈ ప్రమాదం సంభవించింది. కూలీలంతా అస్సాంకు చెందినవారిగా తెలుస్తోంది. ఇదే ప్రాంతంలో గతంలో, 2025 డిసెంబరు 23న కూడా ఇలాంటి డైనమైట్ పేలుడే సంభవించింది. ఆ ప్రమాదంలో ఇద్దరు గని కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఇది ఈ ప్రాంతంలో అక్రమ మైనింగ్ వల్ల జరుగుతున్న రెండో పెద్ద ఘటనగా అధికారులు చెబుతున్నారు.

## సిగ్గులేకుండా సమర్థించుకుంటున్నారు : టీడీపీ నేతలపై ఆర్కే రోజా ఫైర్

న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): వైసీపీ మాజీమంత్రి జోగి రమేశ్ ఇంటిపై జరిగిన దాడిని ఆ పార్టీ మహిళా నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్రంగా ఖండించారు. టీడీపీ కార్యకర్తలు కర్రలు, రాడ్లు పట్టుకుని పబ్లిక్ గా దర్జాగా తిరుగుతుంటే పోలీసులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ కుటుంబాన్ని పరామర్శించి, ఆయన ఇంటిని పరిశీలించారామె. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జోగి రమేశ్, అంబటి రాంబాబు ఇళ్లపై దాడుల వెనుక నారా లోకేశ్, చంద్రబాబు నాయుడు ఉన్నారన్న విషయం నిజం కాదా? అని ప్రశ్నించారు. చేసిందంతా చేసి.. తన నాయకుడిని తిట్టారు కాబట్టే దాడులు చేశామని సిగ్గులేకుండా సమర్థించుకుంటున్నారని ధ్వజమెత్తారు. తమ నేతలను చూసుకునే టీడీపీ శ్రేణులు బరితెగించారని ఆరోపించారు. 18 నెలలుగా జోగి రమేశ్ కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం సాధిస్తోందన్నారు. గతంలో ఆయనపై, ఆయన కొడుకులు, భార్యపై కూడా కేసులు పెట్టారన్నారు. తిట్టిన ప్రతి ఒక్కరి ఇళ్లపై రాళ్లువేసి, పెట్రోల్ పోసి తగలబెట్టాలంటే.. చంద్రబాబు, బాలకృష్ణలు కూడా ప్రధాని మోదీని ఇష్టానికి తిట్టారని, వారి ఇళ్లను ఏం చేయాలని ప్రశ్నించారు.

# కుమార్తె తెచ్చిపెట్టిన అదృష్టం.. లాటరీలో రూ. 49 కోట్ల జాక్‌పాట్

మొదటి పేజీ తరువాయి

అయితే ఈ టికెట్ నంబర్‌ను ఎంపిక చేసే సమయంలో తన చిన్నారి కుమార్తెను అడగగా, ఆమె సూచించిన నెంబర్‌నే శంతను ఎంచుకున్నారు. ఆ చిన్నారి పాదగుణమే శంతనును నేడు మల్టీ మిలియనీర్‌ను చేసింది.

లక్కీ డ్రాలో తన నెంబర్ గెలిచినట్లు నిర్వాహకుల నుంచి ఫోన్ రాగానే శంతను ఆనందానికి అవధులు లేవు. ఈ వార్త తెలియగానే ఉడుపిలోని ఆయన స్వగృహంలో పండుగ వాతావరణం నెలకొంది. బంధువులు, స్నేహితులు పెద్ద ఎత్తున తరలివచ్చి మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకుంటున్నారు. "ఈ విజయం నాది కాదు, నా కుమార్తె నా జీవితంలోకి తెచ్చిన అదృష్టం" అని శంతను భావోద్వేగంతో వెల్లడించారు. ఈ భారీ మొత్తంతో తన కుటుంబ భవిష్యత్తును చక్కదిద్దుకోవడం తో పాటు, కొంత మొత్తాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తానని ఆ వ్యక్తి స్పష్టం చేశాడు. ఏది ఏమైనప్పటికి శాంతను శెట్టిగార్ కు కుమార్తె రూపంలో అదృష్టం వరించిందని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ నేత లక్కీ ఒబెరాయ్ కాల్చివేత

న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పంజాబ్ రాష్ట్రంలో గత కొద్ది నెలలుగా రాజకీయ పార్టీల నేతల హత్యలు జరుగుతూనే ఉన్నాయి. పోలీసులు, స్థానిక ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికి ఈ హత్యలు మాత్రం ఆగడం లేదు. తాజాగా.. పంజాబ్‌లోని జలంధర్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ నేత లక్కీ ఒబెరాయ్‌ను గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం ఉదయం మోడల్ టౌన్‌లోని ఒక గురుద్వారా వెలుపల.. ఒబెరాయ్ తన కారులో గురుద్వారాకు చేరుకున్నాడు. అదే సమయంలో వెనుక నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చిన దుండగులు ఆయన పై విచక్షణారహితంగా తుపాకులతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఆయనను పోలీసులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ మరణించినట్లు ఏసీపీ పర్మిందర్ సింగ్ తెలిపారు.

అనంతరం పోలీసులు మీడియాతో మాట్లాడుతూ.. దుండగులు ఒబెరాయ్ లక్ష్యంగా కనీసం ఐదు రౌండ్ల కాల్పులు జరిపినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు తెలిపారు. కాల్పులు జరిపిన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఉన్నతాధికారులు భారీ పోలీసు బలగాలతో ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పట్టపగలు, రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ హత్య జరగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# పెళ్లివేడుకలో అంతులేని విషాదం.. బస్సు ప్రమాదంలో 13 మంది మృతి

న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): బంధుమిత్రులు, సన్నిహితుల సమక్షంలో పెళ్లి చేసుకున్న దంపతులు కొత్త జీవితం ప్రారంభించాల్సిన వేళ ఘోర ప్రమాదం జరిగింది. 60 మందితో కొండప్రాంతంలో వెళ్తున్న బస్సుపై డ్రైవర్ పట్టు కోల్పోవడంతో లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో స్పాట్ లో 8 మంది మృతి చెందగా.. మరో ఐదుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. నేపాల్ లోని బైటడి జిల్లా పుర్చౌడి మున్సిపాలిటీ –7 లో భావానే నుంచి బజాంగ్ కు వెళ్తున్న బస్సు (సూపా ప్రావిన్స్ 02 001 ఖ్ఘు 1119) పుర్చౌడి మున్సిపాలిటీ పరిధిలో బడ్గాన్ మోడ్ వద్ద ప్రమాదానికి గురైంది.

పోలీసులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి ఈ దుర్ఘటన జరిగింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అక్కడికి చేరుకున్న సైన్యం, పోలీసులు సహాయక చర్యలు చేపట్టి గాయపడిన 45 మందిని ఆస్పత్రికి తరలించారు. వారిలో 16 మంది పరిస్థితి విషమంగా ఉంది. కాగా.. వధూవరులు ఆ బస్సులో లేకపోవడంతో వారికి ప్రాణాపాయం తప్పింది. కుటుంబ సభ్యుల మరణాలతో ఇరువురి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులను కేశవ్ రాజ్ జోషి (40), అశోక్ రాజ్ జోషి (13), బసంత జోషి (35), బిస్నా దత్త జోషి (41), మోహన్ దేవ్ భట్ట (60), బసంత రాజ్ రటాలా (40), పుష్ప అవస్థి (40), దీపక్ రాజ్ జోషి (28), కిసానా దత్త జోషి (46), కేశవ్ రాజ్ భట్ట (27), సుశీల్ జోషి (15) లుగా గుర్తించారు. మరికొందరిని గుర్తించాల్సి ఉంది. కాగా.. క్షతగాత్రులు దాదెల్ధురా, ధన్గడి, బజాంగ్ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

## రూ.23 కోట్ల విలువైన గంజాయి సీజ్.. నోరెళ్లబెట్టిన కస్టమ్స్ అధికారులు

న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తమిళనాడు రాజధాని చెన్నైలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. చెన్నై ఎయిర్‌పోర్ట్ లో భారీగా గంజాయి పట్టుబడింది. రూ. 25 కోట్ల విలువ ఉంటుందని కస్టమ్స్ అధికారులు అంచనాకు వచ్చారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు విమానాశ్రయ కస్టమ్స్ విభాగం శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. చెన్నై ఎయిర్ ఇంటెలిజెన్స్ యూనిట్ అధికారులు ఇచ్చిన సమాచారం ఆధారంగా.. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు అడ్డుకున్నారు. వారి లగేజీని క్షుణ్ణంగా పరిశీలించగా ప్యాక్ చేసి తీసుకొచ్చిన గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి చెన్నైకి మాదకద్రవ్యాలను రవాణా చేస్తే నగదు చెల్లిస్తామని చెప్పడంతోనే తాము ఈ పని చేసినట్లు నిందితులు పేర్కొన్నారు. ఇద్దరిని అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రాణం మీదకు తెచ్చిన ముక్కుపుడక! వైరల్ అవుతున్న షాకింగ్ ఎక్స్‌రే

న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారతీయ సంప్రదాయంలో స్త్రీలకు ముక్కుపుడక ఒక ప్రత్యేకమైన అందం. ఇది ముఖ సౌందర్యాన్ని రెట్టింపు చేస్తుందని చాలామంది భావిస్తుంటారు. కానీ, ఆ అందమే ఒక మహిళ ప్రాణాల మీదకు తెచ్చింది. చిన్న అజాగ్రత్త ఎంత పెద్ద ప్రమాదానికి దారితీస్తుందో తెలిపే ఒక ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వైరల్ వీడియో ప్రకారం.. ఒక మహిళ ముక్కుపుడక పెట్టుకుంది కానీ, దాని వెనుక ఉండే పిన్ ను సరిగ్గా బిగించుకోలేదు. అది లూజుగా ఉండటంతో ఆమె గమనించలేదు. గాలి పీల్చుకునే క్రమంలో ఆ ముక్కుపుడక పిన్ కాస్త ఊడిపోయి, పొరపాటున ముక్కులో నుంచి నేరుగా ఊపిరితిత్తుల్లోకి జారిపోయింది. దీంతో ఆమెకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తింది.

బాధితురాలిని వెంటనే ఆసుపత్రికి తరలించి పరీక్షించగా అసలు విషయం బయటపడింది. ఆమె ఊపిరితిత్తుల్లో ఆ చిన్న పిన్ ఇరుక్కుని ఉన్నట్లు ఎక్స్‌రేలో స్పష్టంగా కనిపించింది. దీనికి సంబంధించిన ఫోటోను చికిత్స చేసిన డాక్టర్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వైద్యులు ఆమెకు అత్యవసర చికిత్స అందించి ప్రమాదాన్ని నివారించారు. ఈ ఘటన నేపథ్యంలో వైద్యులు మహిళలకు కీలక సూచనలు చేస్తున్నారు.

# పాకిస్తాన్‌లో భారీ పేలుడు.. 50 మంది దుర్మరణం

న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో భారీ పేలుడు సంభవించింది. శుక్రవారం ప్రార్థనల అనంతరం మసీదు వద్ద పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో 50 మంది పౌరులు అక్కడికక్కడే దుర్మరణం చెందగా.. వందల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న భద్రతా బలగాలు సహాయక చర్యలు మొదలెట్టాయి. క్షతగాత్రులను దగ్గర్లోని ఆసుపత్రికి తరలిస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా ఇస్లామాబాద్‌లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. అయితే ఇప్పటివరకు బాధ్యులుగా ఎవరు ప్రకటించలేదు. ఇదిలావుంటే, మూడు నెలల క్రితం, నవంబర్ 11, 2025న, ఇస్లామాబాద్‌లోని జీ–11 ప్రాంతంలోని జిల్లా, సెషన్స్ కోర్టు భవనం వెలుపల ఆత్మాహుతి బాంబు దాడి జరిగింది. ఆ పేలుడులో 12 మంది మరణించగా, 30 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే.

ప్రస్తుతం పాకిస్తాన్‌ను ఉగ్ర భూతం నీడలా వెంటాడుతోంది. ఆ దేశంలో ముష్కరులు సృష్టిస్తున్న రక్తపాతం అంతా ఇంతా కాదు. ఈ విపత్తును అరికట్టేందుకు పాకిస్తాన్ భద్రతా దళాలు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాయి. పాక్ సైన్యం 'ఇంటెలిజెన్స్ ఆధారిత ఆపరేషన్లను' వేగవంతం చేసింది. తాజాగా జరిగిన బ్లాస్టింగ్ కూడా ఉగ్రమూకల పనే అయి ఉండొచ్చని పాక్ భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి.

# ఆర్బీఐ కీలక నిర్ణయం.. రెపో రేట్లు యథాతథం

మొదటి పేజీ తరువాయి

గత ఏడాది కాలంలో ఇప్పటికే 125 బేసిస్ పాయింట్ల వరకు కోత విధించిన నేపథ్యంలో, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను బట్టి ఈసారి నిలిపివేయాలని కమిటీ నిర్ణయించింది. స్టాండర్డ్ డిపాజిట్ ఫెసిలిటీపై 5 శాతం, మార్జినల్ స్టాండిగ్ ఫెసిలిటీపై 5.50 శాతం, బ్యాంకు రేటుపై 5.50 శాతం, క్యాష్ రిజర్వ్ రేషియోపై వడ్డీ రేట్లు 3 శాతంగా ఉండనున్నట్లుగా వెల్లడించారు.

జీడీపీ, ద్రవ్యోల్బణం అంచనాలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కోసం జీడీపీ వృద్ధి అంచనాను మునుపటి 6.8 శాతం నుంచి 7.4కి పెంచింది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం కోసం ద్రవ్యోల్బణం అంచనాను 2.6 శాతం నుంచి 2 శాతాకి తగ్గించారు. ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం సానుకూల అంశమని ఎంపీసీ కమిటీ తెలిపింది.

ఈఎంఐల్లో మార్పులు నిల్..

అదేవిధంగా మార్కెట్‌లో నగదు లభ్యతను పెంచడానికి రూ. 1 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీల కొనుగోలు చేపట్టనున్నట్లుగా ప్రకటించారు. అమెరికా, యూరోపియన్ యూనియన్‌తో కుదిరిన వాణిజ్య ఒప్పందాల వల్ల భారత ఎగుమతులు పెరిగే అవకాశం ఉందని, ఇది ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని గవర్నర్ సంజయ్ మల్హోత్రా వివరించారు. ఇక వార్షిక బడ్జెట్ సమావేశాల తర్వాత తర్వాత జరిగిన ఈ మొదటి సమీక్షలో వృద్ధిని ప్రోత్సహిస్తూనే ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచేలా ఆర్‌బీఐ సమతుల్య నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రస్తుతానికి హోమ్ లోన్, ఇతర రుణాల ఈఎంఐల్లో మార్పులు ఉండే అవకాశం లేదు.

# చైల్డ్ ట్రాఫికింగ్ కేసుల్లో కదిలిన డొంక.. నలుగురు ఏజెంట్లు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

తాజాగా నలుగురు ఏజెంట్లను అరెస్ట్ చేయగా.. హైదరాబాద్‌లో వారికి సహకరిస్తున్న ఐవీఎఫ్ ఏజెంట్లు, మధ్యవర్తులపై నిఘా పెంచారు. ఇందులో ప్రధాన సూత్రధారుల ప్రమేయం ఉన్నట్లుగా పోలీసులు వెల్లడించారు. గత రెండేళ్లలో ఇప్పటి వరకు 25 మంది శిశువులను విక్రయించినట్లుగా ప్రాథమిక విచారణలో తేలింది. ప్రస్తుతం ఆ పిల్లల ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది.

కలర్, జెండర్ బట్టి రేట్ ఫిక్స్..

అయితే, ఈ ముఠా శిశువులను జెండర్, కలర్‌ను బట్టి విభజించి.. మగ శిశువులను రూ. 10 లక్షల నుంచి 15 లక్షల వరకు, ఆడ శిశువులను రూ. 5 లక్షల నుంచి 8 లక్షల వరకు విక్రయిస్తున్నట్లుగా అహ్మదాబాద్ పోలీసులు తెలిపారు. తెల్లగా ఉన్న శిశువులకు మరింత డిమాండ్ ఉంటుందని పేర్కొన్నారు. గుజరాత్‌లోని పేద కుటుంబాల నుంచి లేదా అక్రమ సంబంధాల వల్ల పుట్టిన పిల్లలను ఈ గ్యాంగ్ కేవలం రూ. 1 నుంచి రూ. 2 లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. అక్కడి నుంచి మహిళా ఏజెంట్ల ద్వారా రైలు లేదా బస్సు మార్గాల్లో హైదరాబాద్‌కు తరలిస్తుంటారని వెల్లడించారు. అదేవిధంగా పోలీసుల కళ్లుగప్పి మహిళలను తల్లుల వేషంలో పంపించారని పోలీసులు స్పష్టం చేశారు.

చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాలో చాలా మంది గతంలో ఫెర్టిలిటీ సెంటర్లలో ఏజెంట్లుగా పనిచేసిన వారేనని తెలిపారు. దంపతులకు పిల్లలు కలగని బలహీనతను ఆసరాగా చేసుకుని, వారికి దత్తత పేరుతో మోసగించి ఈ పిల్లలను విక్రయిస్తున్నారు. శిశువుల విక్రయం, కొనుగోలు రెండూ తీవ్రమైన నేరాలని.. సంతానం లేని వారు పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే కేవలం అధికారిక మార్గాల ద్వారానే వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు.

# జర్నలిస్టులకు తీపికబురు.. అక్రిడిటేషన్లకు ఈనెల 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ




న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల కోసం 'తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్–2025'ను అధికారికంగా విడుదల చేసింది. ఈ మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ (ఐ&పిఆర్) జీవో నెం. 252ను జారీ చేస్తూ, కొత్త నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియను ప్రారంభించింది. అయితే, అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ అండ్ డిజిటల్ మీడియా ప్రతినిధులు ఫిబ్రవరి 9 నుంచి సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి రెండు సంవత్సరాలు ఉండనుంది. అక్రిడిటేషన్లకు అర్హత కోసం దినపత్రికలు కనీసం 2 వేల ప్రతుల సర్క్యులేషన్ కలిగి ఉండాలనే నిబంధన పెట్టారు. అదేవిధంగా వార, పక్ష పత్రికలు కనీసం 18 నెలల పాటు నిరంతరంగా ప్రచురితమై ఉండాలనే కండీషన్ కూడా ఉంది.

డెస్క్ జర్నలిస్టుల విషయంలో మీడియా సంస్థలు కనీసం 33 శాతం మహిళలకు కేటాయించడం తప్పనిసరి చేశారు. అక్రిడిటేషన్ కోటాలో కూడా మహిళా జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. కనీసం ఏడాది కాలంగా నడుస్తున్న వెబ్‌సైట్లు, గత ఆరు నెలల్లో సగటున నెలకు 5 లక్షల యూనిక్ విజిటర్లను కలిగి ఉన్న పక్షంలో అక్రిడిటేషన్‌కు అర్హులు. కార్డు జారీ తర్వాత అక్రిడిటేషన్ కార్డు పోతే డూప్లికేట్ లేదా రీప్లేస్‌మెంట్ కార్డుల కోసం రూ. 250 రూపాయల రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీకి మీడియా అకాడమీ చైర్మన్ అధ్యక్షత వహించగా, ఐ అండ్ పీఆర్ కమిషనర్ కో–చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ కమిటీకి చైర్మన్‌గా ఉంటారు. ఈ కమిటీలలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులకు కూడా స్థానం కల్పించారు. కొత్త నిబంధనల ప్రకారం.. అక్రిడిటేషన్ పొందిన ప్రతినిధులు కార్డులను కేవలం వృత్తిపరమైన అవసరాలకు మాత్రమే ఉపయోగించాలి. తమ విజిటింగ్ కార్డులు లేదా లెటర్ హెడ్‌లపై 'ప్రభుత్వ గుర్తింపు పొందిన' అని ముద్రించుకోకూడదని కొత్త అక్రిడిటేషన్ రూల్స్ స్పష్టం చేస్తున్నాయి.

# 18 ఏళ్ల బాలిక 30 వారాల గర్భాన్ని తొలగించాలని సుప్రీంకోర్టు ఆదేశం

న్యూస్ డెస్క్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఇటీవల లైంగిక దాడికి గురైన 18 ఏళ్ల బాధితురాలికి సుప్రీంకోర్టు లో ఊరట లభించింది. లైంగిక దాడి కారణంగా బాలిక గర్భం దాల్చింది. దీంతో ఆమె ప్రస్తుతం 30 వారాల గర్భాన్ని కలిగి ఉండగా.. దానిని వైద్యపరంగా ముగించేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతినిచ్చింది. ఈ మేరకు జస్టిస్ బి.వి. నాగరత్న , జస్టిస్ ఉజ్జల్ భూయాన్ లతో కూడిన ధర్మాసనం సంచలన తీర్పునిచ్చింది. గర్భం దాల్చిన సమయం పెరిగినప్పటికీ, బాధితురాలి మానసిక స్థితి, ఆమె హక్కులను పరిగణనలోకి తీసుకుంటూ కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.

ఈ కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ.. మహిళకు తన శరీరంపై సంపూర్ణ హక్కు ఉంటుందని, పునరుత్పత్తి ఎంపిక అనేది అత్యంత ప్రధానమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇష్టం లేకపోయినా ఒక మహిళ తన గర్భాన్ని కొనసాగించాలని ఏ కోర్టు కూడా బలవంతం చేయలేదని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. బాధితురాలు గర్భం దాల్చడానికి కారణమైన ఘటన, ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా ఆ శిశువును మోయడం వల్ల కలిగే మానసిక వేదనను కోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది.

చివరగా, గర్భంలో ఉన్న శిశువు అక్రమ సంబంధం వల్ల లేదా అఘాయిత్యం వల్ల కలిగింది కావడం, పైగా తల్లి ఆ బిడ్డను కనడానికి సిద్ధంగా లేకపోవడం అనే అంశాలే ఇక్కడ ప్రధానమని కోర్టు పేర్కొంది. "తల్లి యొక్క పునరుత్పత్తి స్వయంప్రతిపత్తికి ప్రాధాన్యత ఇవ్వాలి" అని చెబుతూ, అప్పీలు దారు గర్భాన్ని తొలగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

# 11వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ జోరు



మోత్కూరు, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ 11వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పసల మరియన్న -- పసల విజయలకు మద్దతుగా విస్తృత ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మోత్కూరు పట్టణ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేసిందని, రానున్న కాలంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. 11వ వార్డులోని ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే సామర్థ్యం పసల మరియన్న - పసల విజయలకు ఉందని, వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల వాతావరణాన్ని ఉత్సాహంగా మార్చారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా అభివృద్ధే మా ఏకైక లక్ష్యం

### 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం స్వప్న-సోమనర్సయ్య




మోత్కూరు, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ ఆరోవ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గడ్డం స్వప్న--సోమనర్సయ్య ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇంటింటి ప్రచారంతో పాటు కాలనీల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుస్తున్న ఈ అభ్యర్థికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వార్డు అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అభ్యర్థి గడ్డం స్వప్న-సోమనర్సయ్య తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మహిళలు, యువత, పేద వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ విధానాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తున్నారు. “సేవాభావంతో పనిచేసే నాయకత్వం కావాలి” అంటూ స్థానికులు కాంగ్రెస్ అభ్యర్థికి అండగా నిలుస్తుండటం గమనార్హం. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే స్పందిస్తున్న తీరు వార్డులో విశ్వాసాన్ని పెంచుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఎన్నికల్లో మోత్కూరు మున్సిపాలిటీ ఆరోవ వార్డులో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఖాయం చేస్తామని పార్టీ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థిగా కోకా రేణుక - డాక్టర్ బిక్షం



మోత్కూరు, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ 5వ వార్డు బుజిలాపురంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ అభ్యర్థిగా కోకా రేణుక - డాక్టర్ బిక్షం ఎన్నికల బరిలో నిలిచి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారం, వీధివీధి సమావేశాలతో వార్డు ప్రజల మద్దతు సంపాదిస్తూ ముందుకుసాగుతున్నారు.సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహన కలిగిన అభ్యర్థిగా కోకా రేణుక - డాక్టర్ బిక్షం గుర్తింపు పొందారని స్థానికులు చెబుతున్నారు. బుజిలాపురం వార్డులో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాల వంటి మౌలిక సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని ప్రచారంలో అభ్యర్థి స్పష్టం చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, మరోసారి బిఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. మహిళలు, యువత నుంచి విశేష స్పందన లభిస్తోందని పార్టీ నాయకులు తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డులో బిఆర్ఎస్ విజయం ఖాయమని, కోకా రేణుక -- డాక్టర్ బిక్షం భారీ మెజారిటీతో గెలుస్తారని బిఆర్ఎస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనంలో నల్ల మధు యాదవ్ ఇంటింటికీ తిరిగి మద్దతు కోరిన కౌన్సిలర్ అభ్యర్థి”

### ప్రజా సేవకే నా ప్రాధాన్యం: 10వ వార్డులో ఆశీర్వదించాలంటున్న నల్ల మధు యాదవ్



మోత్కూర్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పదవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నల్ల మధు ప్రజల మద్దతు కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “నాయకుడిగా కాదు. మీ సమస్యలను నేరుగా వినే సేవకుడిగా మీ ముందుకు వచ్చాను. పదవ వార్డు అభివృద్ధే నా లక్ష్యం” అని స్పష్టం చేశారు. పదవ వార్డులో త్రాగునీటి సమస్య, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని నల్ల మధు హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకమే తన బలమని, వార్డు అభివృద్ధికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు, వార్డు యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నల్ల మధుకు మద్దతు తెలిపారు. “ప్రజల ఆశీర్వాదంతో గెలిచి పదవ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాను” అని నల్ల మధు ధీమా వ్యక్తం చేశారు.

# పారిశుద్ధ్య కార్మికుడి సేవలు వెలకట్టలేనివి

### అమ్మాపురం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి



తొర్రూరు, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పారిశుద్ధ్య కార్మికుడి సేవలు వెలకట్టలేనివని అమ్మాపురం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి అన్నారు. తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడిగా గత 15 సంవత్సరాలుగా సేవలందించి గారె ఉప్పలయ్య పదవి విరమణ పొందారు. శుక్రవారం వారి దంపతులను సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉదయాన్నే ప్రజలు నిద్ర లేవకముందే గ్రామాన్ని శుభ్రం చేస్తూ.. స్వచ్ఛభారత్ సంకల్పంతో పర్యావరణ పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు సమాజ ఆరోగ్యానికి వెన్నెముక లాంటి వారని, కరోనా మహమ్మారి విపత్కర సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గ్రామంలో సేవలందించి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య స్నేహితునికి ఆర్థిక సహాయం



ఇనుగుర్తి, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): స్నేహితుడు ఆరోగ్యంతో బాధపడుతుండగా అతనికి అండగా బాల్య స్నేహితులంతా కలిసి ఆర్థిక సహాయం అందించిన సంఘటన ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల 1988-1989 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థి తుళ్ళ జంపయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా అతనికి బాల్య స్నేహితులంతా కలిసి15216 రూపాయలు అందించి ఆపదలో మేమున్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పప్పుల వెంకన్న, పెద్దూరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, తుమ్మ సుజాత, పబ్బోజు శ్యామల, కారంపూడి ఏకాంబరం, బాదే హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తా. -ఆశీర్వదించి గెలిపించండి: అంగడీ సాంబరాజు

### గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి



స్టేషన్ ఘనపూర్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా అంగడీ సాంబరాజు ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డు పరిధిలోని కాలనీలు, బస్తీలలో విస్తృతంగా పర్యటిస్తూ గడపగడపకు వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి మద్దతు కోరుతున్నారు.ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను ఆత్మీయంగా విని నమోదు చేసుకుంటూ, ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ముఖ్యంగా తాగునీటి సరఫరా, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.“ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేయడం నా ధ్యేయం. 16వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా. నన్ను ఆశీర్వదించి గెలిపించండి” అని అంగడీ సాంబరాజు ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రచారానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభిస్తోందని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.వార్డు అంతటా ఎన్నికల సందడి నెలకొనగా అభ్యర్థి విజయంపై పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# ఆశీర్వదించి గెలిపించండి..12వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### -బిఆర్ఎస్ అభ్యర్థి కూరపాటి కవిత యాదగిరి



స్టేషన్ ఘనపూర్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి కూరపాటి కవిత యాదగిరి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వార్డు పరిధిలో గడప గడపకు తిరుగుతూ ఓటర్లను కలుసుకుని మద్దతు కోరారు.పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లిన కవిత యాదగిరి, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు వంటి పథకాలతో ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీటి సదుపాయాల మెరుగుదల కోసం కృషి చేస్తానని తెలిపారు.స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చిన ఆమె, 12వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు తనకు ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

# భూభారతి రివిజన్ సర్వే - మూడు గ్రామాల సరిహద్దు రాయి గుర్తింపు



స్టేషన్ ఘనపూర్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భాగంగా శు క్రవారం రోజు జనగామ జిల్లాలో రివిజన్ సర్వే కార్యక్రమం నిర్వహించారు.సహాయ సంచాలకులు, భూసర్వే విభాగం జనగామ జిల్లా ఆధ్వర్యంలో, ఘనపూర్ స్టేషన్ రెవెన్యూ డివిజనల్ అధికారి డి.యస్. వెంకన్న పర్యవేక్షణలో ఈ సర్వే చేపట్టారు.చిల్పూర్ మరియు ఘనపూర్ స్టేషన్ మండలాల పరిధిలోని చిన్న పెండ్యాల, రాజవరం, ఘనపూర్ స్టేషన్ గ్రామాలకు సంబంధించిన ట్రై జంక్షన్ (మూడు గ్రామాల సరిహద్దు) రాయిని అధికారులు గుర్తించారు.ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి డి.యస్. వెంకన్న మాట్లాడుతూ..భవిష్యత్తులో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే ఈ సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్వే కార్యక్రమానికి రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్లు వెంకటేశ్వర్లు,విజయ్ కుమార్, డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్ రాజు, గిర్దావర్లు శ్రీకాంత్, లోకేష్, అలాగే మూడు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# నేను 1995 సీబీఎన్ తప్ప 2014 కాదు

ఏపీ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తాను 1995లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడుని తప్ప, 2014 నాటి చంద్రబాబు కాదని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. చేసిన తప్పులను సరిదిద్దడం ఒక సమస్య అయితే, వాటిని చేసిన వారిని ఎదుర్కోవడం మరో సమస్య అని పేర్కొన్నారు.. కర్నూలు పర్యటనలో బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ.. మామిడి కాయలు తెచ్చి రోడ్లపై పడేస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో బలప్రదర్శన చేయాలని, కానీ ప్రజల ప్రాణాలు, ఆస్తులకు భద్రత ఉండాలా లేదా అన్నది ఆలోచించాలని హెచ్చరించారు. రాయలసీమను ప్రపంచానికి హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని చంద్రబాబు ప్రకటించారు. ముచ్చుమర్రి, పోతురెడ్డిపాడు ఉన్నప్పటికీ డబ్బుల కక్కుర్తితో రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ తెచ్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అనుమతులు లేకపోవడంతో ఎన్‌జీటీ పనులు నిలిపివేస్తే తనపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు.



పశ్చిమ ప్రాంతాలకు నీళ్లు రావాలంటే వేదవతి ప్రాజెక్టు పూర్తి కావాలని, తుంగభద్ర నీటిని కర్నూలు జిల్లా ఎక్కువగా వినియోగిస్తే కరువు సమస్య తీరుతుందని తెలిపారు చంద్రబాబు.. ఆర్డీఎస్ కుడి కాలువపై వర్కౌట్ చేస్తామని, గుండ్రేవుల అంతర్రాష్ట్ర సమస్యపై తెలంగాణ, కర్ణాటక, ఏపీతో చర్చించి త్వరగా పరిష్కరిస్తామని చెప్పారు. వేదవతి ప్రాజెక్టుకు రూ.1942 కోట్లు ఖర్చవుతాయని, ఇప్పటివరకు 16 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. తీవ్రవాదులతో పోరాడిన సందర్భంలో తనపై 24 క్లేమోర్ మైన్స్ పేల్చారని చంద్రబాబు వెల్లడించారు. అయినా వెంకటేశ్వర స్వామి తనను కాపాడారని చెప్పారు. ఇక, వివేకానంద రెడ్డి హత్య కేసులో తనపై అనవసరంగా నరాసుర రక్త చరిత్ర అంటూ రాశారని, ఇప్పుడు తనను అపాలజీ చెప్పమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

గుంటూరు నుంచి విజయవాడకు వెళ్లడానికి 6 గంటలు పడుతోందని, ఆ రోడ్డుపై ఇంకెవరూ వెళ్లకూడదా అని ప్రశ్నించారు. రౌడీయిజం, గుండాయిజం చేస్తూ బలప్రదర్శన చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు చంద్రబాబు.. ఇక, టెక్నాలజీ ఇప్పుడు గేమ్‌చేంజర్‌గా మారిందన్నారు. పింఛన్లకు ఏటా రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అన్ని ప్రభుత్వ పథకాలపై ప్రజలకు నేరుగా ఫోన్లు చేసి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నామని చెప్పారు. కర్నూలు జిల్లాలో 65 శాతం మంది పరిస్థితి బాగుందని చెప్పారని వెల్లడించారు. అధికారులు సమర్థత పెంచుకుంటే వారితో ఉంటానని స్పష్టం చేశారు. అమరావతి, పోలవరం, నదుల అనుసంధానాన్ని పూర్తి చేస్తామని చంద్రబాబు తెలిపారు. పేదరికం నిర్మూలన లక్ష్యంగా పని చేస్తామని, రాయలసీమలో ఏరోస్పేస్ పరిశ్రమలు, డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు సీఎం చంద్రబాబు.

## ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థి ఆత్మహత్యపై హైకోర్టు సంచలన వ్యాఖ్యలు.. ఎస్పీకి కీలక ఆదేశాలు




ఏపీ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): శ్రీవాణి ఇంజనీరింగ్ కాలేజీలో 2021లో అనుమానాస్పదంగా మృతి చెందిన మువ్వల గణేష్ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో పూర్తి విచారణ జరగలేదని హైకోర్టు తీవ్రంగా అభిప్రాయపడింది. హైకోర్టు అభిప్రాయం ప్రకారం, పోలీసులు కొన్ని వ్యక్తులను రక్షించడానికి మృతుడు ఆత్మహత్య చేసుకున్నాడని కట్టుకథలు తయారు చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు నిందితులను పట్టుకోవడంలో విఫలమయ్యారని హైకోర్టు వెల్లడించింది. హైకోర్టు సీబీఐ ద్వారా కేసు విచారణ జరపించి, రాష్ట్ర పోలీసులు తప్పు చేసారా చూడమని సిఫార్స్ చేసింది. తప్పు చేసిన వారిపై డిపార్ట్మెంటల్ చర్యలు తీసుకోవాలని కూడా సూచించింది. హైకోర్టు శ్రీకాకుళం ఎస్పీని ఈ నెల 13న తమ ముందు హాజరు కావాలని ఆదేశించింది. ఎస్పీ పూర్తి విచారణ రిపోర్టును కూడా హైకోర్టుకి సమర్పించాలి అని ఆదేశాలు జారీ చేశారు.

కేసు విషయానికి వస్తే.. మువ్వల గణేష్ మత్స్యకార కుటుంబానికి చెందిన యువకుడు. ఆయన తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించి, కచ్చితమైన విచారణ కోసం కోరారు. వారు ఆరోపించారు, గణేష్ కాలేజీలో డ్రగ్స్ అమ్ముతున్నారని తేల్చి చెప్పడంతో కాలేజీ యాజమాన్యం దాడి చేసి చంపేసిందని. పోలీసుల ఫైనల్ రిపోర్ట్ ప్రకారం, ప్రేమ విఫలాన్ని కారణంగా మృతి చెందినట్లు పేర్కొనబడింది. అయితే, మృతుడి తల్లిదండ్రుల న్యాయవాది జడ శ్రావణ్ వాదనలు సమగ్రంగా పరిశీలించి, కేసు నుండి కాలేజీ యాజమాన్యాన్ని రక్షించడానికి రాజకీయ ప్రయత్నాలు జరుగుతున్నాయని హైకోర్టుకు తెలియజేశారు. హైకోర్టు జడ శ్రావణ్ వాదనలను గౌరవిస్తూ, పూర్తి విచారణ జరుపుకుని తప్పిదాలుంటే బాధ్యత వహించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## లవ్ మ్యారేజ్ చేసుకున్న కూతురు.. కర్మకాండలు చేసిన తల్లిదండ్రులు



ఏపీ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): చిత్తూరు జిల్లాలోని ఎస్ఆర్ పురం మండలం పిల్లారి కుప్పం గ్రామంలో తల్లిదండ్రులను కాదని ప్రేమ పెళ్లి చేసుకున్న కుమార్తెకు తల్లిదండ్రులు కర్మకాండలు నిర్వహించారు. పిల్లారి కుప్పం గ్రామంలో సుబ్రహ్మణ్యం రెడ్డి కుమార్తె హేమ ప్రియ అదే గ్రామానికి చెందిన కిషోర్ అనే యువకుడు ప్రేమించుకున్నారు. అబ్బాయి తల్లిదండ్రులు అమ్మాయి తల్లిదండ్రులని గత వారం క్రితం మీ కుమార్తెను మా కుమారుడికి ఇచ్చి పెళ్లి చేయండి, వాళ్లిద్దరూ ప్రేమించుకుంటున్నారు అని అబ్బాయి తల్లిదండ్రులు అడగడంతో కుదరదని అమ్మాయి పేరెంట్స్ తెలిపారు.

దీంతో హేమ ప్రియ– కిశోర్ ఇద్దరూ ఇంటి నుంచి వెళ్లి వివాహం చేసుకొని బెంగళూరుకు వెళ్లినట్లు సమాచారం. ఇది తెలుసుకున్న అమ్మాయి తల్లిదండ్రులు తర్వాత రోజు గ్రామంలో నా కుమార్తె చనిపోయింది అని పిండ ప్రదానం చేశారు. ఆ అమ్మాయి చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రామంలో బంధువులకి మా కుమార్తె చనిపోయింది అని కర్మ క్రియలు చేస్తూ అన్నదానం చేశారు.

## జగన్ ఇబ్రహీంపట్నం పర్యటనలో మరొకరు మృతి



ఏపీ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నం పర్యటనలో మరో విషాదం చోటు చేసుకుంది. ఇప్పటికే ఈ పర్యటనలో వైసీపీ కార్యకర్త రాంబాబు గుండెపోటుతో మరణించిన సంగతి తెలిసిందే. కాగా మరో యువకుడు బైక్ స్టంట్ చేస్తూ రోడ్డుపై బార్ గేట్ ను గుద్దుకుని మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తిని భార్గవ్ గా గుర్తించారు. ఇదిలా ఉంటే జగన్ మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబాన్ని పరామర్శించేందుకు ఇబ్రహీంపట్నంకు వెళ్లారు. అక్కడ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అయితే జగన్ పర్యటనకు పర్మిషన్ లేదని పోలీసులు చెబుతున్నారు. పరామర్శల సమయంలో పెద్ద ఎత్తున ప్రజలు వస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పోలీసులు ఓ నోట్ కూడా విడుదల చేశారు. వైసీపీ ముందుగానే జగన్ పర్యటన రూట్ మ్యాప్ విడుదల చేసిన నేపథ్యంలో పోలీసులు ఈ నోట్ రిలీజ్ చేశారు.

## ఉద్యోగం తీశారని కోపం.. తుపాకీతో బెదిరించి డబ్బుతో పరారీ



ఏపీ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): బెజవాడలో దోపిడీ చేసిన ఘటన కలకలం రేపుతుంది. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సోదరుడు రాజేంద్ర నిర్వహిస్తున్న గ్యాస్ ఏజెన్సీలో తుపాకీతో బెదిరించి డబ్బు దోచుకెళ్లిన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. అయితే, ఏజెన్సీలో డెలివరీ బాయ్స్‌గా పని చేస్తున్న ధీరజ్, భజరంగ్, దినేష్ అనే ముగ్గురు యువకులు ఈ ఘటనకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఇక, నిందితులు రాజస్థాన్‌కు చెందిన వారు కాగా, గ్యాస్ డెలివరీ సమయంలో కేవలం హిందీ మాత్రమే మాట్లాడటంతో కస్టమర్లతో, సిబ్బందితో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో యాజమాన్యం వారిని ఉద్యోగాల నుంచి తొలగించింది.

ఈ నేపథ్యంలో నిన్న సాయంత్రం డ్యూటీ యూనిఫామ్ అప్పగిస్తామని గ్యాస్ ఏజెన్సీకి వచ్చిన నిందితులు, షట్టర్ మూసివేసి లోపల ఉన్న ఉద్యోగికి తుపాకీ చూపించి కౌంటర్‌లో ఉన్న సుమారు లక్ష రూపాయల నగదును తీసుకుని నిందితులు పరారయ్యారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే, నిందితులు ఉపయోగించినది అసలైన తుపాకీనా, లేక బొమ్మ తుపాకీనా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## సుప్రీం కోర్టు కన్నా చంద్రబాబు పదవి గొప్ప కాదు : వైఎస్ జగన్



ఏపీ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తిరుమల లడ్డూ లో జంతువుల కొవ్వు కలువలేదని సుప్రీంకోర్టు నియమించిన సీబీఐ ఇచ్చిన చార్జ్‌షీట్ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు కంటే చంద్రబాబు పదవి గొప్పది కాదని వ్యాఖ్యనించారు. అయితే చంద్రబాబు స్వార్థంతో వేసుకుంటున్న ఏకసభ్య కమిషన్‌తో ఎటువంటి ఫలితం ఉండదని అన్నారు.

ఇటీవల టీడీపీ శ్రేణుల దాడులతో దహనానికి గురైన మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిని, సందర్శించి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమల లడ్డూపై చంద్రబాబు ఎన్ని రకాలుగా అవాస్తవాలను ప్రచారం చేసిన చులకన కావడం ఖాయమని అన్నారు. లడ్డూలో జంతు కొవ్వు కలిసిందని బాబుకు ఎవరు చెప్పారని ప్రశ్నించారు.

టీటీడీ ప్రక్షాళన కాకముందే ఈవో శ్యామలరావును ఎందుకు తొలగించారని తెలిపారు. పాపం చేసింది ఎవరో తేల్చలని, ఆ భగవంతుడు చంద్రబాబు బుద్ధి, జ్ఞానం రావాలని కోరుకుంటున్నానని అన్నారు. జోగి రమేష్ ఇంటిపై యాసిడ్, పెట్రోల్ బాటిళ్లతో పోలీసులు, టీడీపీ గూండాలు కుమ్మక్కై విధ్వంసం చేశారని ఆరోపించారు. వైసీపీ నాయకులపై దాడులకు పాల్పడుతున్న వారిని తాము అధికారంలోకి వచ్చిన తరువాత బోన్‌లో నిలబెడుతామని , వారందరికి శిక్ష పడుతుందని తెలిపారు.


## హమ్మయ్య.. ఆ పులిని పట్టేసుకున్నార్రోయ్..



ఏపీ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తూర్పు గోదావరి జిల్లా పెద్దపులి కథ సుఖాంతమైంది. పులిని పట్టుకునేందుకు పుణే బృందం రెస్క్యూ ఆపరేషన్ సక్సెస్ అయింది. మత్తు ఇంజెక్షన్ ఇచ్చి అధికారులు పెద్దపులిని పట్టుకున్నారు. దీంతో రైతులు, గ్రామస్తులు అంతా ఊపిరి పీల్చుకుంటున్నారు.

వివరాల్లోకి వెళితే.. శుక్రవారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా కూర్మాపురంలో పాడుబడిన ఇంట్లో పులి గాండ్రింపులు వినిపిస్తున్నట్లు స్థానికులు గుర్తించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. అటవీశాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని పులిని బంధించేందుకు పూణే నుంచి వచ్చిన నిపుణులు, అటవీశాఖ సిబ్బంది ప్రయత్నాలు చేశారు. ఇందులో భాగంగా.. దానికి గన్ ద్వారా మత్తు ఇంజక్షన్ ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే.. ఆ సమయంలో పులి అక్కడ నుంచి సమీపంలోని పొలాల్లోకి వెళ్లిపోయింది. ఏ సమయంలో అయినా పులి బయటకు వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. శుక్రవారం సాయంత్రం వరకూ రెక్కి నిర్వహించి సక్సెస్‌ఫుల్‌గా పులి పట్టుకున్నారు.

## భార్య చున్నీ ఇరుక్కోవడంతో బైక్ ప్రమాదం.. ఎండాడ హైవేపై ఘోరం



ఏపీ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): విశాఖపట్నం నగరంలోని ఎండాడ జాతీయ రహదారిపై శుక్రవారం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైక్ వెనుక చక్రంలో భార్య చున్నీ ఇరుక్కోవడంతో వాహనం అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో మహిళ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఎండాడ – జూ పార్క్ మధ్య గల జాతీయ రహదారిపై ఒక దంపతులు బైక్‌పై విశాఖ నగరం వైపు వెళ్తున్నారు. ప్రయాణంలో ఉండగా అనుకోకుండా మహిళ మెడలోని చున్నీ బైక్ వెనుక చక్రంలో చిక్కుకుంది. చక్రం వేగంగా తిరుగుతుండడంతో చున్నీ ఒక్కసారిగా మహిళ మెడకు బలంగా బిగుసుకుపోయింది. దీంతో బైక్ అదుపుతప్పి ఒక్కసారిగా రోడ్డుపై పల్టీ కొట్టింది.

అపస్మారక స్థితిలోకి బాధితురాలు

చున్నీ మెడకు బలంగా చుట్టుకోవడంతో ఊపిరి అందక ఆ మహిళ అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. ఆమె భర్తకు ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన తోటి వాహనదారులు వెంటనే స్పందించి, వారిని ఆటోలో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితులకు చికిత్స అందుతోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై విచారణ జరుపుతున్నారు. బాధితులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే మహిళలు తమ చున్నీలు లేదా చీర కొంగులు చక్రాల్లో పడకుండా జాగ్రత్త వహించాలని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

KR TV మన క్రాంతి
శనివారం 07 ఫిబ్రవరి 2026

# తొర్రుర్ పట్టణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం తొర్రుర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం
- అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది




తొర్రుర్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా ,13 వ వార్డులో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశ్శస్విని రెడ్డి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని తొర్రూర్ పట్టణ అభివృద్ధికి తోడ్పడుదాం అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టిఆర్ఎస్, బిజెపి నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి గెలిపించుకుంటే, పట్టణానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో సిసి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, మరిన్ని వసతులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి సంక్షేమం పేరుతో దోచుకున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూ గ్యాస్ సిలిండర్, రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర సంక్షేమ పథకాల అందిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా తొర్రూర్ కి సెంట్రల్ లైబ్రరి,సబ్ రిజిస్టార్, పోస్టు మార్టం బిల్డింగ్ ని ఫైర్ రిజిస్ట్రేషన్ బిల్డింగ్ లని అతి త్వరలోనే మేము అందిస్తామని తెలిపారు, తొర్రూర్ పట్టణంలో ఉన్న 16 వార్డులకి 16 వార్డులు గెలుచుకోబోతున్నామని తెలిపారు,ఈ ప్రచార కార్యక్రమం లో బసన బోయిన. రాజేష్, మహేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ నాగ మల్లేశ్వర స్వామి దేవాలయము శ్రీ స్పటిక లింగేశ్వర స్వామి ప్రధమ వార్షికోత్సవం

### దేవాలయ చైర్మన్ నీల అంజయ్య గౌడ్



కుత్బుల్లాపూర్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నిజాంపేట్ మున్సిపల్ పరిధిలోని బాచుపల్లి శ్రీ హోమ్స్ కాలనీలో శ్రీశ్రీశ్రీ నాగమల్లేశ్వర స్వామి దేవాలయము శ్రీ స్పటిక లింగేశ్వర స్వామి ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ హోమ్స్ కాలనీలో ఐదో తారీకు గురువారం ఉదయం అష్టోత్తర గటాభిషేకం, 108 కళాశాలతో అభిషేకం, రుద్ర హోమం, హారతి,మంత్రపుష్పం, మహా సుదర్శన వాహనం తీర్థ ప్రసాద వితరణ, అదేవిధంగా ఆరో తారీకు శుక్రవారం ఏకాదశ రుద్రాభిషేకం, మహా పూర్ణాహుతి, శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, అనంతరం మధ్యాహ్నం 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది సాయంత్రం శివపార్వతుల పల్లకి సేవ దేవాలయ దిగ్బంధన నక్షత్ర హారతి మంత్రపుష్పం మహా ఆశీర్వాద తీర్థ ప్రసాద వితరణ మండప ఉద్వాసన తదితర పూజా కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రవిశాస్త్రి నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ శ్రీ హోమ్స్ కాలనీ ప్రెసిడెంట్ నీలా అంజయ్య గౌడ్, దేవాలయ ప్రెసిడెంట్ సింగం నాగముణి రెడ్డి, అడ్వైజర్ రాజి రెడ్డి, కమిటీ సభ్యులు మహిళ మణులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## నిరాహార దీక్షను విజయవంతం చేయాలి

### కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పటేల్ రామన్న గౌడ్



నర్సింహులపేట, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): కల్లు గీతా కార్మిక సంఘం చేపట్టే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పటేల్ రామన్న గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు..ఈనెల 17న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం నిర్వహించే నిరాహార దీక్షకు గీత కార్మికులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.గీత కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని వారి సంక్షేమానికి బడ్జెట్లో రూ.5000 వేల కోట్లు కేటాయించాలని,కల్లు గీతా కార్మికుల అందరికీ కాటమయ్య రక్షణ కవచాలు అందజేయాలన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలతో పాటు పలు డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు గాడిపెల్లి రవి,ధోనికన జంపయ్య, సురేష్,సోమన్న,వెంకన్న,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించిన బాల బ్రహ్మాచారి




కుత్బుల్లాపూర్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నిజాంపేట్ పరిధిలోని బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ దగ్గర కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి,ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ కె బాల బ్రహ్మాచారి, ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండిన వారికి కొత్త ఓటర్ కార్డు ఇవ్వటానికి అలాగే చిరునామా మార్పు కొరకు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇలా మా ఇళ్ళ దగ్గరకు వచ్చి ఆన్లైన్లో కానీ పేరు చేంజ్ చేసుకోవడం కానీ బాగుంది అని వ్యక్తపరిచారు అదేవిధంగా మా పని పోగొట్టుకొని మేము మీ సేవల దగ్గరకు వెళ్లి తీసుకోవడం టైం చాలా వృధా అవుతుంది కాబట్టి ఇక్కడికి వచ్చి చేపిస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ కె బాల బ్రహ్మచారి, నందకుమార్, అశోక్ రావు, బాలకృష్ణ, హుమార్ బాయ్,నరసింహ గౌడ్, మల్లేష్, రాజు, రామారావు, సలీం, నిర్మల,శాలబి, సమ్మక్క, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శివ ఎంటర్ప్రైసెస్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో భారత్ సింహ రెడ్డి




కుత్బుల్లాపూర్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి భాగ్యలక్ష్మి కాలనీ లో అవదూత గౌరవ్ & అవదూత గోపాల్, నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శివ ఎంటర్ప్రైసెస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి శ్రీ శివ ఎంటర్ప్రైసెస్ ని ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇలాంటి సాపులు మరెన్నో పెట్టి ప్రజలకు నాణ్యమైన వస్తువులు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో షాప్ యాజమాన్యం కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎరబాటి సంపత్ రావు ఉద్యోగ విరమణ సభ



గీసుకొండ,, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జెడ్పీఎచ్ఎస్ శాయంపేట లోఎరబాటి సంపత్ రావు ఉద్యోగ విరమణ సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, సంపత్ రావు ఆదర్శనీయ ఉపాధ్యాయుడిగా పాఠశాల అభివృద్ధికి, ఉపాధ్యాయ సంఘాల బలోపేతానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఎమ్మెల్సీ విజయంలో సంపత్ రావు పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంపత్ రావు ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లా పీఆర్‌టీయూ నాయకులు, గీసుకొండ ఎంఈఓ రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల సంక్షేమ హాస్టల్లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్, పాఠశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలో వసతి, సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట, శివారు లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల హాస్టల్, పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని డైనింగ్ హాల్, స్టోర్ రూమ్,కిచెన్ షెడ్, లైబ్రరీ, ఇ క్లాస్ రూమ్, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. కిచెన్ రూమ్ లో విద్యార్థులకు వడ్డించుటకు తయారుచేసిన భోజనం, పప్పు, కూరలు, సాంబారు పరిశీలించారు, కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, తదితర నిత్యావసరాలను కలెక్టర్ తనిఖీ చేసి తాజా కూరగాయలు, నాణ్యమైన వంట పదార్థాలను వంటల్లో వినియోగించాలన్నారు, వంట సామాన్లు, కూరగాయలు వెలుతురు తగిలే విధంగా పైన టేబుల్ మీద ఉంచుకోవాలని అన్నారు. డైనింగ్, వాష్ ఏరియా ఎప్పుడు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అన్నారు. తదుపరి తరగతి గదులను పరిశీలించి ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులతో మాట్లాడారు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నా రు. హాస్టల్ భవనంలో ఏమైనా మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ లు ఐ.నీలా, అరుణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మరణం తలుపు తట్టిన వేళ ఆశగా నిలిచిన చేయి

### అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించిన నాయకులు



గీసుకొండ, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గీసుకొండ గ్రామానికి చెందిన కందికొండ మొగిలి మరియు వీరగోని సారంగపాణి అనారోగ్యంతొ మరణించారాని తెలుసుకొని వారి కుటుంబాలను పరామర్శించి ప్రజా సేవకులు, పేదల పెన్నిధి అల్లం బాలకిషోర్ రెడ్డి పంపించిన ఆర్థిక సహాయాన్ని ఒక్కొక్కరికి 5,000చొప్పున మొత్తం 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన జిల్లా నాయకులు వీరగొని రాజ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దౌడు బాబు , కోల కుమార స్వామీ ఉపసర్పంచ్ కోట ప్రమోద్ మేకల యాకుబ్, పొగాకు భిక్షపతి, దొనికేల రాములు,దౌడు సునీల్, రామా కుమారా స్వామి, దౌడు నర్సయ్య, ఇనుముల ప్రభాకర్,దౌడు రాజు, దౌడు రాజేష్ , పాకనాటి మధు, బండారి సతీష్,కోట ఐలయ్య,దౌడు రాంబాబు, కోట రాజీబ్, కోట నర్సయ్యా, చాపర్తి కొమురమ్మ, మేకలబాబు, మేకలసుమన్, సారంపెల్లి రాజిరెడ్డి, చాపర్తి రాజు,చాపర్తి రాజమౌళి, చాపర్తి రమేష్, చాపర్తి వరుణ్, కందికొండ సాంబయ్య, దిడ్డి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవిపల్లిలో ఘనంగా బొడ్రాయి పండుగ



గీసుకొండ, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గ్రామ దేవత బొడ్రాయి పండుగను పురస్కరించుకుని గంగదేవిపల్లి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూసం స్వరూప--రమేష్, ఉపసర్పంచ్ మెడిద ప్రశాంత్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, గ్రామ వాటర్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పండుగలో భాగంగా గ్రామ ఐక్యతకు ప్రతీకగా కేక్ కట్ కార్యక్రమం నిర్వహించి ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. గ్రామ దేవత ఆశీస్సులతో గ్రామానికి శాంతి, సుఖసంతోషాలు, సమృద్ధి, మంచి వర్షాలు, పంటల అభివృద్ధి కలగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## ఆక్రమించుకుంటున్న ప్రభుత్వ భూములను కాపాడాలి

### తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బండి రమేష్



నర్సింహులపేట, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను కాపాడాలని మండల కేంద్రానికి చెందిన బండి రమేష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్ బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వెనుక వైపు ఉన్న స్థలాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించి వాడుకుంటున్నారని రెవిన్యూ అధికారులు స్పందించి కాపాడాలి కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్,రైతులు పాతూరి మధు రెడ్డి,బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సురేష్,కొండ్రెడ్డి క్రాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం ఈ బ్రేక్‌ఫాస్ట్‌లను తింటున్నారా..?
# అయితే కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి జాగ్రత్త..!



హెల్త్ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): అల్పాహారం రోజులో ఎంతో ముఖ్యమైన భోజనం అని చెప్పవచ్చు. మనం రోజంతా ఉత్సాహంగా ఉండడానికి, రోజంతా అలసట లేకుండా పని చేసుకోవడానికి, మన రోజు సంతోషంగా గడవడానికి అల్పాహారం తీసుకోవడం చాలా అవసరం. మధ్యాహ్నం, సాయంత్రం సమయంలో ఆహారాన్ని తీసుకున్నా లేదా తీసుకోకపోయినా అల్పాహారం విషయంలో మాత్రం అస్సలు నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు చెబుతుంటారు. అలాగే మనం తీసుకునే అల్పాహారం మన ఆరోగ్యానికి శక్తిని, పోషకాలను అందించేదిగా ఉండాలని కూడా వారు చెబుతూ ఉంటారు. అయితే మనం తీసుకునే కొన్ని అల్పాహారాలు గుండె ఆరోగ్యానికి అంత మంచివి కావు. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. గుండెపోటుతో పాటు ఇతర గుండె సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సులభంగా, వేగంగా తయారు చేసుకోదగిన కొన్ని అల్పాహారాలు దీర్ఘకాలిక గుండె ఆరోగ్యానికి హానిని కలిగిస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను ఎక్కువగా పెంచే కొన్ని అల్పాహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

కార్న్ ఫ్లేక్స్..

చక్కెరతో నిండిన కార్న్‌ఫ్లేక్స్ వంటి వాటిని చాలా మంది ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. వీటిని తయారు చేయడం చాలా సులభమైనది కనుక ఉదయం పూట బిజీగా ఉండే వారు వీటిని ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. కార్న్‌ఫ్లేక్స్ వంటివి శుద్ధి చేసిన చక్కెరతో నిండి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ట్రైగ్లిజరాయిడ్స్ పెరుగుతాయి. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. డోనట్స్, క్రోసెంట్స్, మఫిన్లు వంటి వాటిని కూడా అల్పాహారంలో భాగంగా తీసుకుంటూ ఉంటారు. ఇవి రుచిగా ఉండడం వల్ల సరైన అల్పాహార ఎంపికగా చాలా మంది భావిస్తారు. కానీ ఇవి శుద్ధి చేసిన పిండి ( మైదా), ట్రాన్స్ ఫ్యాట్స్ తో నిండి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల చెడుకొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడంతో పాటు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది.

పూరీలు, బ్రెడ్..

ఉదయం పూట అల్పాహారంలో భాగంగా చాలా మంది పూరీలను తింటూ ఉంటారు. వీటిలో సంతృప్త కొవ్వులు, సోడియం వంటివి ఎక్కువగా ఉంటాయి. పూరీలను తీసుకోవడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా పెరుగుతాయి. ఇక చాలా మంది అల్పాహారంలో ఒక కప్పు ఫుల్ ఫ్యాట్ మిల్క్, చీజ్ లేదా ఫుల్ ఫ్యాట్ క్రీమ్ వంటివి వాటిని కాఫీతో కలిపి తీసుకుంటూ ఉంటారు. ఇవి రుచిగా ఉన్నప్పటికీ వాటిలో సంతృప్త కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం దెబ్బతింటుంది. బ్రెడ్ ను కూడా చాలా మంది అల్పాహారంగా తీసుకుంటూ ఉంటారు. బ్రెడ్ తో రకరకాల వంటకాలు చేసి పిల్లలకు కూడా ఇస్తూ ఉంటారు. బ్రెడ్ ను శుద్ధి చేసిన పిండితో తయారు చేస్తారు. కనుక దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడంతో పాటు కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా పెరుగుతాయి. అంతేకాకుండా బ్రెడ్ లో పోషకాలు తక్కువగా ఉంటాయి. కానీ క్యాలరీలను, కార్బొహైడ్రేట్స్ ను మాత్రం అధికంగా అందిస్తాయి.

గుండె ఆరోగ్యానికి హాని..

అలాగే చాలా మంది ప్రయాణాల్లో సులభంగా ఉంటుందని ప్రీ ప్యాక్డ్ బ్రేక్‌ఫాస్ట్ బార్స్ ను తీసుకుంటూ ఉంటారు. ఇవి ప్రయాణానికి అనుకూలంగా ఉన్నప్పటికీ వీటిలో చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వులు, కృత్రిమ పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కనుక వీటిని తీసుకోకపోవడం మంచిది. ఉదయం పూట సమయం తక్కువగా ఉంటుందని చాలా మంది త్వరగా అయ్యే అల్పాహారాలను తీసుకుంటూ ఉంటారు. అలాగే కొంతమంది రుచిని దృష్టిలో పెట్టుకుని నూనెలో వేయించిన అల్పాహారాలను తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. ఇవన్నీ కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంతో పాటు మన గుండె ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. కనుక మనం తీసుకునే అల్పాహారం మన ఆరోగ్యానికి మేలు చేసేదిగా అయి ఉండాలని, శరీరానికి రోజంతా పనిచేయడానికి కావల్సిన శక్తిని, పోషకాలను అందించేదిగా ఉండాలని వైద్యులు తెలియజేస్తున్నారు.

## రక్తనాళాల్లో బ్లాక్స్ ఉన్నాయా..? ఈ ఆహారాలను తీసుకుంటే మేలు జరుగుతుంది..!



హెల్త్ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): శరీరం గుండా ఆక్సిజన్ ను, రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలు ధమనులు. గుండె ఆరోగ్యం ఉండడంలో ఇవి ముఖ్య పాత్ర పోషిస్తాయి. ధమనుల లోపలి గోడల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల ధమనులు మూసుకుపోతాయి. కాలక్రమేణా ఇది రక్తసరఫరాను తగ్గిస్తుంది. దీని వల్ల గుండెపోటు, స్ట్రోక్ లేదా మరణం వంటివి వచ్చే ప్రమాదం ఉంది. కనుక ధమనులు మూసుకుపోకుండా జాగ్రత్త వహించాలి. ధమనులు ఆరోగ్యంగా ఉంటేనే గుండె ఆరోగ్యంగా, గుండెపై ఎక్కువగా ఒత్తిడి పడకుండా ఉంటుంది. కనుక ధమనుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా చాలా అవసరం. మనం తీసుకునే కొన్ని రకాల ఆహారాల ద్వారా ధమనుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ధమనులు మూసుకుపోయిన సమస్యతో బాధపడే వారు అలాగే ఈ సమస్య రాకూడదు అని భావించే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ధమనుల ఆరోగ్యాన్ని కాపాడే, మూసుకుపోయిన ధమనుల సమస్యను తగ్గించే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఓట్స్, సుగంధ ద్రవ్యాలు..

మూసుకుపోయిన ధమనుల సమస్యతో బాధపడే వారు ఓట్స్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఫైబర్ తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇన్‌ఫ్లమేషన్ తగ్గించడంలో, శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. ఓట్స్ ను తీసుకోవడం వల్ల ధమనుల్లో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా ఉండడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. సుగంధ ద్రవ్యాల్లో కూడా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. ఫ్రీరాడికల్స్ ను తగ్గించడంలో ఇవి ఎంతో దోహదపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గడం వల్ల ధమనులు, గుండె ఆరోగ్యంతో పాటు శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అల్లం, మిరపకాయలు, దాల్చిన చెక్క, మిరియాలు వంటి వాటిని తీసుకోవడం వల్ల ధమనులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు గుండె జబ్బులు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుంది.

టమాటాలు..

ధమనులు మూసుకుపోకుండా నిరోధించడంలో టమాటాలు అద్భుతంగా పనిచేస్తాయి. టమాటాల్లో లైకోపీన్, విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్, విటమిన్ ఇ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. టమాటాలను అల్లం, దాల్చిన చెక్క వంటి సుగంధ ద్రవ్యాలతో కలిపి తీసుకోవడం వల్ల మరింత మేలు కలుగుతుంది. అలాగే ధమనులు మూసుకుపోకుండా చేయడంలో క్యాబేజి, బ్రోకలీ, కాలీఫ్లవర్ వంటి కూరగాయలు ఎంతో దోహదపడతాయి. వీటిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ధమనులు మూసుకుపోయే అవకాశాలు తక్కువగా ఉంటాయి. సిట్రస్ జాతి పండ్లను తీసుకోవడం వల్ల గుండె జబ్బులతో పాటు గుండెపోటు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. ఈ పండ్లల్లో విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్ ను తగ్గించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

చేపలు..

చేపలను తీసుకోవడం కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వీటిలో ఒమెగా 3ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గేలా మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. చేపలను తీసుకోవడం వల్ల వాపు తగ్గడంతో పాటు రక్తం గడ్డకట్టడం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ విధమైన ఆహారాలను తీసుకోవడం వల్ల ధమనులు మూసుకుపోవడం తగ్గడంతో పాటు ఈ సమస్య భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటుందని, ఈ ఆహారాలు గుండె ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని వైద్యులు చెబుతున్నారు.



క్రాంతి

# క్రీడలు

epaper.krtvnews.com



## వరల్డ్ కప్ ముందు ఆసీస్‌కు కోలుకోలేని దెబ్బ.. కమ్మిన్స్ తర్వాత హేజిల్‌వుడ్ కూడా అవుట్..?




స్పోర్ట్స్ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీ20 ప్రపంచకప్ ప్రారంభ వేళ ఆస్ట్రేలియా జట్టు కు ఊహించని షాక్ తగిలింది. ఇప్పటికే వెన్నునొప్పి కారణంగా పూర్తి సిరీస్ కు కెప్టెన్ పాట్ కమ్మిన్స్ దూరం కాగా.. తాజాగా మరో స్టార్ బౌలర్ గాయంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాడు. ప్రపంచ కప్ సమరం ప్రారంభానికి మరి కొద్ది గంటల సమయం ఉన్న వేళ ఆస్ట్రేలియా జట్టుకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ జట్టులోని ప్రధాన బౌలింగ్ అస్త్రాలు ఒక్కొక్కరుగా గాయాల బారిన పడటం ఆసీస్ అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే స్టార్ పేసర్, రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ టోర్నీకి దూరం కాగా, ఇప్పుడు మరో కీలక బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ కూడా అదే బాటలో పయనిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

కెప్టెన్ పాట్ కమ్మిన్స్ గైర్హాజరీ

ఆస్ట్రేలియా జట్టుకు వెన్నెముక వంటి పాట్ కమ్మిన్స్ గాయం కారణంగా వరల్డ్ కప్ మొత్తానికి దూరం కావడం ఆ జట్టుకు పెద్ద మైనస్. ప్రాక్టీస్ సెషన్‌లో తీవ్రమైన వెన్నునొప్పి రావడంతో వైద్యులు ఆయనకు కనీసం రెండు నెలల పాటు విశ్రాంతి అవసరమని సూచించారు. కమ్మిన్స్ కేవలం బౌలర్‌గానే కాకుండా, జట్టును ముందుండి నడిపించే నాయకుడిగా కూడా ఆస్ట్రేలియాకు ఎంతో ముఖ్యం. ఆయన స్థానంలో ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ జట్టు పగ్గాలు చేపట్టనున్నారు.

హేజిల్‌వుడ్‌కు గాయం.. ఆసీస్ శిబిరంలో గుబులు

కమ్మిన్స్ లేని లోటును భర్తీ చేస్తాడని భావించిన జోష్ హేజిల్‌వుడ్ సైతం ఇప్పుడు గాయపడటం ఆస్ట్రేలియాను కోలుకోలేని దెబ్బ తీసింది. నెట్ ప్రాక్టీస్ సమయంలో హేజిల్‌వుడ్ కాలి కండరాలు పట్టేయడంతో ఆయన మైదానాన్ని వీడాల్సి వచ్చింది. స్కానింగ్ నివేదికల ప్రకారం, ఆయన కోలుకోవడానికి సమయం పట్టేలా ఉంది. టీ20 ఫార్మాట్‌లో పవర్‌ప్లేలో, డెత్ ఓవర్లలో అత్యంత పొదుపుగా బౌలింగ్ చేసే హేజిల్‌వుడ్ లేకపోవడం జట్టు బౌలింగ్ సమతుల్యతను దెబ్బతీస్తుంది.

బౌలింగ్ విభాగం పై ప్రభావం

ప్రస్తుతం ఆస్ట్రేలియా బౌలింగ్ విభాగంలో అనుభవజ్ఞుడైన బౌలర్‌గా మిచెల్ స్టార్క్ ఒక్కడే మిగిలారు. ఆడం జంపా స్పిన్ విభాగంలో పటిష్టంగా ఉన్నప్పటికీ, పేస్ విభాగంలో అనుభవం లేని యువ బౌలర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జేవియర్ బార్ట్ లెట్, నాథన్ ఎల్లిస్ వంటి వారిని తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అయితే, కీలకమైన వరల్డ్ కప్ మ్యాచ్‌ల్లో కమ్మిన్స్, హేజిల్‌వుడ్ వంటి హేమాహేమీలు లేకపోవడం ఆస్ట్రేలియా టైటిల్ వేటపై ఖచ్చితంగా ప్రభావం చూపుతుందని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే హేజిల్‌వుడ్ గాయం తీవ్రత, అతను ఎన్ని మ్యాచులకు దూరం అయ్యాడనే వార్తలపై ఇంకా పూర్తి క్లారిటీ రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే నేటి నుంచి టీ20 ప్రపంచ కప్ ప్రారంభం కానుంది.

## మొహం నిండా రక్తంతో క్రికెటర్ బెన్ స్టోక్స్



స్పోర్ట్స్ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఇంగ్లాండ్ టెస్ట్ క్రికెట్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గురువారం దర్హామ్‌లో జరిగిన నెట్స్ ట్రైనింగ్ సెషన్ సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్టు సమాచారం. స్టోక్స్ ఆ సమయంలో నెట్స్ పక్కన నిలబడి ఉన్న సమయంలో క్రికెట్ బాల్ ముఖానికి గట్టిగా తగిలింది. అతని కుడి వైపు ముఖానికి పెద్ద గాయమయ్యి, తీవ్ర రక్తస్రావం జరిగింది. ఈ ఘటనతో మైదానంలో ఉన్నవాళ్లంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.

బాల్ బలంగా తగలడంతో స్టోక్స్ కుడి కన్ను చుట్టూ బాగా వాచిపోయి, నల్లగా మారింది. కుడి చెంపపై చిన్న కట్ అయినట్టు కూడా తెలుస్తోంది. ముక్కులో నుంచి రక్తం కారడంతో వెంటనే వైద్యులు అతనికి ప్రాథమిక చికిత్స అందించారు. ముక్కులో కాటన్ ప్యాడ్ పెట్టి రక్తస్రావాన్ని ఆపారు. ముఖం మొత్తం రక్తంతో నిండిపోయిన దృశ్యం చూసి అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే బయటకు కనబడినంత ప్రమాదం ఏమీ లేదని వైద్యులు తెలియజేసారు.

ఈ ఘటన తర్వాత బెన్ స్టోక్స్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటో పోస్ట్ చేయడం మరోసారి చర్చనీయాంశంగా మారింది. అంత పెద్ద గాయంలోనూ ఏ మాత్రం హ్యూమర్ తగ్గకుండా.. ముఖం మీద గాయాలతో, రక్తంతో ఉన్న ఫోటోను షేర్ చేస్తూ **You should see the state of the cricket ball** అని సరదాగా క్యాప్షన్ పెట్టాడు. అంటే "బాల్ పరిస్థితి ఏలా ఉందో చూడాలి" అని జోక్ చేసాడు. అయితే మైదానంలో జరిగే గాయాలపై జోక్ చేయడం స్టోక్స్‌కు కొత్త కాదు.

స్టోక్స్ గాయాలు చూసి అభిమానులు ఒకవైపు భయపడినా.. మరోవైపు అతని ధైర్యాన్ని మెచ్చుకున్నారు. సోషల్ మీడియాలో "స్పీడీ రికవరీ స్టోక్స్", "త్వరగా కోలుకుని మళ్లీ మైదానంలో చూడాలని ఉంది" అంటూ కోరుకుంటున్నారు. ఎన్నో గాయాల నుంచి కోలుకొని తిరిగి వచ్చిన స్టోక్స్ మళ్లీ స్ట్రాంగ్ కంబ్యాక్ ఇస్తాడని, ఈ గాయం కూడా స్టోక్స్ ను ఆపలేదని క్రికెట్ ప్రేమికులు అంటున్నారు.

కాగా ఇంగ్లాండ్ జట్టు తదుపరి టెస్ట్ సిరీస్ జూన్ 4 నుంచి న్యూజిలాండ్‌తో లార్డ్స్‌లో ప్రారంభం కానుంది. ఆ మ్యాచ్‌కు ఇంకా దాదాపు నాలుగు నెలల సమయం ఉండడంతో, స్టోక్స్ పూర్తిగా కోలుకుని ఆడే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. అంతకుముందు జరిగే కౌంటీ చాంపియన్‌షిప్ ప్రారంభ మ్యాచ్‌ల్లో దర్హామ్ తరపున అతను బరిలోకి దిగే అవకాశం కూడా ఉంది. ఆషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ 4--1తో ఓడిపోవడంతో స్టోక్స్ కెప్టెన్సీపై విమర్శలు వినిపిస్తుండగా.. ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు కూడా అతని నాయకత్వంపై సమీక్ష చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే అభిమానులు మాత్రం బెన్ స్టోక్స్‌కు అండగా నిలుస్తున్నారు.

## "ప్లీజ్ భారత్‌తో మ్యాచ్ ఆడండి".. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు శ్రీలంక రిక్వెస్ట్!




స్పోర్ట్స్ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీ20 వరల్డ్ కప్ దగ్గరపడుతోంది. కానీ ఇప్పటి వరకు పాకిస్థాన్ వైఖరి మార్చుకోలేదు. ఇండియాతో ఆడమని తేల్చి చెప్పేస్తున్నారు. పాకిస్థాన్ భారత్ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తుందని చెప్పడంతో టీ20 వరల్డ్ కప్‌లో పెద్ద గందరగోళం మొదలైంది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో ఈ మ్యాచ్ జరగాల్సి ఉంది. ఇది కేవలం క్రికెట్ మ్యాచ్ కాదు.. ఇరు దేశాల మధ్య మ్యాచ్‌లు ఉత్కంఠ భరితమైన క్షణాలు.. ఈ ఉత్కంఠే భారీ ఆదాయంగా మారుతుంది. కానీ ఇప్పుడు పాకిస్థాన్ ఆడదని చెప్పడంతో సమస్యలు పెరిగాయి. ఈ నిర్ణయానికి అసలైన కారణం బంగ్లాదేశ్. భారత్‌లో మ్యాచ్‌లు ఆడటానికి బంగ్లాదేశ్ టీం నిరాకరించింది. దాంతో ఐసీసీ వారి ప్లేస్‌లో స్కాట్లాండ్‌ను తీసుకుంది. దీనికి మద్దతుగా పాకిస్థాన్ ప్రభుత్వం తమ జట్టుకు భారత్‌తో ఆడవద్దని ఆదేశాలు ఇచ్చింది.

అయితే..ఈ నిర్ణయం వల్ల శ్రీలంక క్రికెట్ బోర్డు (ఎస్ఎల్సీ) బాధపడుతోంది. ఈ మ్యాచ్ వల్ల టికెట్లు, ప్రసార హక్కులు, ఇతర ఆదాయాలు భారీగా వస్తాయని శ్రీలంక ఆశించింది. కొలంబోలో హోటళ్లు, ఫ్లైట్లు అన్నీ ఫుల్‌గా బుక్ అయ్యాయి. మ్యాచ్ రద్దైతే ఈ ఆదాయం తగ్గుతుంది. టూరిజం కూడా దెబ్బతింటుంది. హోటల్ బుకింగ్‌లు, ఫ్లైట్లు, ఇతర సరఫరాదారులకు ఇబ్బందులు వస్తాయి. దీంతో ఎస్ఎల్సీ ఈ విషయంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు (పీసీబీ) లేఖ రాసింది. గత 2009లో లాహోర్‌లో శ్రీలంక జట్టుపై దాడి జరిగినప్పుడు ఎవరూ పాకిస్థాన్‌కు రాలేదు. అప్పుడు శ్రీలంక మాత్రం వెళ్లి ఆడింది. ఇప్పుడు అదే మద్దతు ఆశిస్తున్నామని లేఖలో పేర్కొంది. మ్యాచ్ ఆడండి, ఇది అందరి ప్రయోజనాలకు మంచిదని విజ్ఞప్తి చేసింది. ఈ లేఖ గురువారం పంపారు.

మరోవైపు భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టంగా చెప్పారు. మేము ఆడటానికి సిద్ధంగా ఉన్నాము. మా ఫ్లైట్ బుక్ అయింది.. కొలంబోకు వెళ్తాం. వాళ్ల నిర్ణయం మా చేతుల్లో లేదన్నారు. గతంలో ఆసియా కప్‌లో న్యూట్రల్ వేదికల్లో ఆడామని టీమిండియా తేల్చి చెప్పింది. కానీ ఇప్పుడు ప్రపంచ కప్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది. ఇప్పుడు పాకిస్థాన్ తన వైఖరిని తెలియజేయాల్సి ఉంది. ఒక వేళ మ్యాచ్‌ను రద్దు చేస్తే జరిగే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇది క్రికెట్‌కు, శ్రీలంక ఆర్థిక వ్యవస్థకు, అభిమానులకు పెద్ద దెబ్బగా మారుతుంది. ఇప్పుడు పీసీబీ ఈ నిర్ణయాన్ని మారుస్తుందా లేదా అనేది చూడాలి.

## గంభీర్‌ను నిందించడం ఆపండి.. తప్పు చేసింది బీసీసీఐ




స్పోర్ట్స్ న్యూస్, 06 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా న్యూజిలాండ్, సౌతాఫ్రికా జట్ల చేతిలో ఘోర పరాభవాన్ని ఎదుర్కొంది. దీంతో గంభీర్ పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత 12 ఏళ్ల పాటు అజేయంగా నిలిచిన టీమిండియా.. గంభీర్ కోచ్‌గా వచ్చిన తర్వాత ముఖ్యంగా టెస్టు క్రికెట్‌లో సొంత మైదానాల్లో భారత్ ప్రదర్శన చెత్తగా ఉండటమే దీనికి ప్రధాన కారణం. ఇలాంటి పరిస్థితులు రావడానికి గంభీర్ ఒక్కడినే బాధ్యుడిని చేయడం సరికాదని, అసలు కారణం బీసీసీఐ నిర్ణయాలేనని మాజీ భారత క్రికెటర్ మునాఫ్ పటేల్ స్పష్టం చేశారు.

స్పిన్ ఆడలేకపోతున్న బ్యాటర్లు: 'బ్రేకింగ్ స్పోర్ట్స్ విత్ వివేక్ సేథియా' కార్యక్రమంలో మాట్లాడిన మునాఫ్ పటేల్.. టీమిండియా సొంత మైదానాల్లో ఓడిపోవడానికి ప్రధాన కారణం బ్యాటర్లు స్పిన్ బౌలింగ్‌ను సరిగ్గా ఆడలేకపోవడమేనని అన్నారు. మన బ్యాటర్లకు కనీసం స్పిన్ బౌలింగ్ లో ఎలా ఆడాలో తెలియడం లేదు.. అందుకు కారణం డొమెస్టిక్ క్రికెట్‌లో తిరిగే పిచ్‌లు లేకపోవడమే అన్నారు. కనీసం 6 మిల్లీమీటర్ల గడ్డి తప్పనిసరి అని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది.. అలా ఉంటే పిచ్ లో బంతి ఎలా తిరుగుతుంది? అని ప్రశ్నించారు.

గంభీర్‌ను తప్పుపట్టవద్దు: గంభీర్‌ను టార్గెట్ చేయడాన్ని మునాఫ్ పటేల్ తీవ్రంగా తప్పుబట్టారు. అందరూ గౌతమ్ గంభీర్‌నే తప్పుపడుతున్నారు.. కానీ ఆయన మైదానంలోకి వెళ్లి బ్యాటింగ్ చేయడం లేదు.. బ్యాటింగ్ చేస్తున్న వాళ్లు సరిగ్గా ఆడలేకపోతున్నారని మండిపడ్డారు. గంభీర్‌పై నిందలు వేయడం అన్యాయం అన్నారు. గతంలో భారత్ హోం గ్రౌండ్స్ లో ఆడే సమయంలో జట్టు బలాలకు అనుగుణంగా పిచ్‌లను తయారు చేసేవారని ఈ మాజీ క్రికెటర్ గుర్తు చేశారు. ముందు మన క్యూరేటర్లు మన బలాన్ని దృష్టిలో పెట్టుకుని పిచ్‌లు సిద్ధం చేసేవారు.. అందుకే సొంత మైదానాల్లో స్పిన్ కి అనుకూలించే పిచ్ లు ఉండేవి.. ఇప్పుడు బ్యాటర్లకు స్పిన్ ఎలా ఆడాలో కూడా తెలియడం లేదని విమర్శించారు.

గంభీర్ మంచి కోచ్: ఒక వ్యక్తినే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు? గంభీర్ మంచి కోచ్.. ఆయన ఇప్పటికే ఒక ఐసీసీ టైటిల్ గెలిచారు అని మునాఫ్ పటేల్ తెలిపారు. ఇంగ్లాండ్‌లో టెస్టు సిరీస్‌ను డ్రా చేయించారు అంటూ గంభీర్‌కు మద్దతు ప్రకటించారు. ఇక, భారత్ 2025 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించలేదు. అంతేకాదు, సొంత మైదానాల్లో దక్షిణాఫ్రికాతో సిరీస్ ఓటమి కారణంగా 2027 డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు కూడా ప్రమాదంలో పడ్డాయని క్రిడా విశ్లేషకులు చెబుతున్నారు.

అయితే, టీ20 ప్రపంచకప్ 2026 రేపటి నుంచి ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 7వ తేదీన అట్టహాసంగా స్టార్ట్ కానున్న ఈ మెగా టోర్నమెంట్, మార్చి 8వ తేదీన జరిగే ఫైనల్‌తో ముగియనుంది. ఈసారి ప్రపంచకప్ టైటిల్ కోసం మొత్తం 20 జట్లు బరిలో ఉండగా, 55 మ్యాచ్‌లు జరగనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా టోర్నీలో అడుగు పెడుతున్న భారత్, మూడోసారి కప్ గెలిచి, టైటిల్‌ను నిలబెట్టుకున్న జట్టుగా రికార్డు సృష్టించాలని చూస్తుంది.




# భ్రమలో ఉన్నాను.. -రాశీ ఖన్నా

యంగ్ హీరోయిన్ రాశీ ఖన్నా ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్నది. 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ చిన్నది మంచి స్టార్ డమ్ అందుకుంది. ఇక చివరగా ఈ అమ్మడు స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ సరసన 'తెలుసు కదా' మూవీలో నటించి మెప్పించింది. థియేటర్లలో రిలీజ్ అయిన ఈ చిత్రం ఓకే ఓకే అనిపించుకున్నప్పటికీ ఈ భామ యాక్టింగ్‌కు మాత్రం ఫుల్ మార్కులే పడ్డాయి.

ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన 'ఉస్తాద్ భగత్ సింగ్' మూవీలో నటిస్తోంది. దీనికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోన్న ఈ చిత్రం మార్చి 26న రిలీజ్ కానుంది. ఇక ఇందులో యంగ్ బ్యూటీ శ్రీలీల కూడా హీరోయిన్‌గా నటిస్తోంది. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియా లో యాక్టీవ్‌గా ఉంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది ఈ ముద్దుగుమ్మ.

ఈ క్రమంలో తాజాగా రాశీ పోస్ట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. తాజాగా ఈ చిన్నది ఇన్‌స్టా లో కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో బ్లాక్ అవుట్ ఫిట్‌లో దర్శనమిచ్చింది. మెడకు బ్లాక్ పెంటెండ్ ఉన్న చైన్‌తో బోల్డ్ స్టిల్స్ ఇచ్చింది. మినిమల్ మేకప్‌తో ఎలిగెంట్‌గా కనిపించింది. ఇక వాటికి.. 'ఆ భ్రమల రాజభవనం' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈపోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారగా.. వీటిని చూసిన నెటిజన్లు ఫైర్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.




# 'రామాయణ' మూవీలో మరో స్టార్ హీరో

గత కొంతకాలంగా దేశవ్యాప్తంగా సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న బాలీవుడ్ భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' నుండి వస్తున్న అప్‌డేట్స్ సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి. దంగల్ ఫేమ్ నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతోంది. ముఖ్యంగా నటీనటుల ఎంపిక విషయంలో దర్శకుడు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రేక్షకుల్లో అంచనాలను పెంచుతున్నాయి. తాజాగా ఈ ప్రాజెక్టులోకి కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతి ఎంట్రీ ఇవ్వబోతున్నారనే వార్త సినిమాపై హైప్‌ను అమాంతం పెంచేసింది. రావణుడి పాత్రలో రాకింగ్ స్టార్ యష్ నటిస్తుండగా, ఆయనకు తమ్ముడు విభీషణుడి పాత్రలో విజయ్ సేతుపతి నిపించనున్నారని తెలుస్తోంది. అధర్మం వైపు నిలబడే అన్న రావణుడికి, ధర్మం కోసం ప్రాణాలైనా ఇచ్చే తమ్ముడు విభీషణుడికి మధ్య జరిగే పోరాటం ఈ సినిమాలో కీలక ఘట్టంగా ఉండబోతోందని టాక్. యష్ అహంకారపూరిత నటనకు, విజయ్ సేతుపతి గంభీరమైన పర్ఫార్మెన్స్ తోడైతే వెండితెరపై రికార్డులు షేకవ్వాల్సిందే అని సినీ అభిమానులు భావిస్తున్నారు. ఈ ఇద్దరు స్టార్స్ మధ్య వచ్చే సన్నివేశాలు చిత్రానికే హైలైట్‌గా నిలుస్తాయని సమాచారం. కేవలం నటీనటుల పరంగానే కాకుండా, సాంకేతిక పరంగా కూడా ఈ సినిమా సరికొత్త రికార్డులను సృష్టించబోతోంది. సుమారు రూ. 4,000 కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్, హాలీవుడ్ లెజెండ్ హాన్స్ జిమ్మెర్ కలిసి సంగీతాన్ని అందిస్తున్నారు. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్ కోసం ఆస్కార్ గెలిచిన DNEG సంస్థ పనిచేస్తుండటం విశేషం. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా నటిస్తున్నారు. ఈ ఏడాది మార్చి 27న శ్రీరామనవమి సందర్భంగా చిత్ర బృందం ఒక భారీ సర్ప్రైజ్‌ను ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఆ రోజున ప్రధాన పాత్రల ఫస్ట్ లుక్ లేదా టీజర్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. ఇక మొదటి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు డిసైడ్ అయ్యారు.

# 'క-2'లో కిరణ్ అబ్బవరం ఉండడా?

## హీరో మార్పుపై నిర్మాత సంచలన వ్యాఖ్యలు!

2024 దీపావళికి విడుదలై, సస్పెన్స్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను అలరించిన 'క' చిత్రం కిరణ్ అబ్బవరం కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. రూ. 50 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని అప్పుడే ప్రకటించారు. అయితే, తాజాగా నిర్మాత చింతా గోపాలకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు కిరణ్ అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. 'శ్రీ చిదంబరం గారు' అనే సినిమా ప్రమోషన్లలో ఆయన మాట్లాడుతూ.. 'క-2' చిత్రాన్ని 2027 జనవరిలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. కానీ, హీరో ఎవరనేది మాత్రం ఇంకా ఖరారు కాలేదని బాంబు పేల్చారు.

దర్శక ద్వయం సుజీత్-సందీప్ ఈ సీక్వెల్ కోసం పని చేస్తున్నారని, కథ డిమాండ్ చేస్తే హీరోను మార్చే అవకాశం కూడా ఉందని నిర్మాత పేర్కొన్నారు. "కంటెంట్ బాగుంటేనే సినిమా ఆడుతుంది.. హీరో పర్ఫార్మెన్స్ కంటే కథకే ప్రాధాన్యత ఇస్తాం" అని ఆయన చెప్పడం గమనార్హం. అంటే 'క' సినిమా కథ అక్కడితో ముగిసిందా లేక మరో కొత్త ప్లాట్‌తో సీక్వెల్ రాబోతుందా అనే అనుమానాలు మొదలయ్యాయి. ఒకవేళ కిరణ్ అబ్బవరం ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంటే, అది ఈ సీక్వెల్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి. కిరణ్ ప్రస్తుతం 'చెన్నై లవ్ స్టోరీ'తో పాటు మరికొన్ని సినిమాలతో బిజీగా ఉన్నారు. 'క' వంటి బ్లాక్ బస్టర్ సీక్వెల్‌లో తన పాత్ర ఉంటుందో లేదో తెలియాలంటే అధికారిక ప్రకటన వరకు వేచి చూడాల్సిందే.




# ఉస్తాద్, పెద్ది క్లోజ్.. ఇక అందరి కళ్లు మెగాస్టార్ 'విశ్వంభర'పైనే!

టాలీవుడ్‌లో భారీ సినిమాల రిలీజ్ డేట్స్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా మెగా ఫ్యామిలీ నుంచి వస్తున్న ప్రాజెక్టులపై అభిమానుల్లో ఆసక్తి పీక్స్‌లో ఉంది. 'పవర్ స్టార్' పవన్ కళ్యాణ్, 'మెగా పవర్ స్టార్' రామ్ చరణ్ సినిమాల రిలీజ్ డేట్స్ వచ్చేశాయి. ఇక ఇప్పుడు అందరి దృష్టి 'మెగాస్టార్' చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర'పైకి వెళ్లింది.

పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా, అలాగే రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రాల విడుదల తేదీలు బుధవారం వచ్చాయి. ఉస్తాద్ మార్చి 26న రిలీజ్ అవుతుండగా.. పెద్ది ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. బాబాయ్, అబ్బాయిలు తమ సినిమాలు పరస్పరం క్లాష్ కాకుండా మంచి గ్యాప్‌ను చూసుకున్నారు. మెగా సినిమాలు ఒకదానికొకటి అడ్డంకి కాకుండా ప్లాన్ చేయడం అభిమానులకు కూడా సంతోషాన్ని కలిగిస్తోంది. ఈ రెండు సినిమాల రిలీజ్ డేట్స్ ఖరారవడంతో.. టాలీవుడ్ రిలీజ్ క్యాలెండర్‌లో ఓ క్లారిటీ వచ్చినట్లయింది.

ఇప్పుడు చిరంజీవి 'విశ్వంభర' ఎప్పుడు విడుదల కానుంది? అనే ప్రశ్న అభిమానుల మనసులను తొలిచేస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా.. వీఎఫ్ఎక్స్ పనుల వల్ల ఆలస్యమైంది. సోషియో-ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్.. చిరంజీవి కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలవనుందని అభిమానులు ఆశిస్తున్నారు. టాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం.. విశ్వంభర టీమ్ త్వరలోనే రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించేందుకు సిద్ధమవుతోందట. జులై రెండో వారంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారట. జులై 9న విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సిద్ధమైందట. బిజినెస్ డీల్స్‌ను క్లోజ్ చేయాలనే ప్లాన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. పవన్, చరణ్ సినిమాల రిలీజ్ డేట్స్ ఫిక్స్ కావడంతో.. ఇప్పుడు మెగా అభిమానులందరి చూపూ విశ్వంభర పైనే ఉంది. రిలీజ్ డేట్ ఎప్పుడు అనౌన్స్ అవుతుందో చూడాలి.



Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com